నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

నేడు సీపీఐ(ఎం)నార్కట్ పల్లి మండల 8వ మహా సభ

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) నార్కట్‌పల్లి మండల 8వ మహాసభ నేడు మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గల శ్రీ వినాయక గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పార్టీ సభ్యులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం

- సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- అధికారులతో సమీక్షా సమావేశం
- మిల్లర్లు ప్రభుత్వంతో సమన్వయంగా పని చేయాలి.
- మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి
- 4048 మంది రైతులకు రూ.52 కోట్లు చెల్లింపు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- హార్వెస్టింగ్ హాలిడే ఇవ్వండి.
- మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారం రోజుల్లో జిల్లాలోని దాన్యం కొనుగోలు కేంద్రాలు, మిల్లులలో ఉన్న ధాన్యం అంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ధాన్యం సేకరణ పై బుధవారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్, ఎస్పీ తో కలిసి రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, పోలీస్ శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మిల్లర్లు ప్రతిరోజు మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు కొనుగోలు చేయాలని, మిల్లర్లకు ప్రభుత్వం తరపున అవసరమైన పూర్తి సహాయ, సహకారాలు ఇస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేవలం 10 శాతం బ్యాంకు గ్యారెంటితో ప్రభుత్వం ధాన్యాన్ని మిల్లులకు కేటాయిస్తున్నదని, అంతేకాక మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అన్ని రకాల సహాయ, సహకారాలను మిల్లర్లకు అందిస్తున్నదన్నారు. ముందుగా మంత్రి అధికారులతో సమీక్షిస్తూ మిల్లుల వద్ద ధాన్యం ఎక్కువ రోజులు ఉండడానికి గల కారణాలు, వివరాలను తెలుసుకున్నారు. రైతులు అమ్మిన ధాన్యం డేటా ఎంట్రీ ఆలస్యం అవుతుందని తెలుసుకొని ఎప్పటికప్పుడే డేటాఎంటర్ చేయాలని, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం గురువారం మధ్యాహ్నం లోగా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు సైతం వెంటనే చేయాలని అన్నారు. మిర్యాలగూడ డివిజన్లో ఎక్కువగా ధాన్యం వస్తున్నందున అక్కడ వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ఇందుకు రైస్ మిల్లర్లు అంగీకరిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

మిల్లర్లు ప్రభుత్వంతో సమన్వయంగా పని చేయాలి.
మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

ధాన్యం సేకరణలో రైతులు ఇబ్బంది పడకుండా మిల్లర్లు, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలని ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు.మిల్లర్లు పూర్తిస్థాయి సామర్థ్యంతో మిల్లులను నడపడమే కాకుండా, ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

4048 మంది రైతులకు 52 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశాం.
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ నల్గొండ జిల్లాలో ఈ వానకాలం ధాన్యం సేకరణలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం ,చెల్లింపులు, తదితర వివరాలను తెలియజేశారు . ఇప్పటివరకు 160 కోట్ల రూపాయల విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ,4048 మంది రైతులకు 52 కోట్ల రూపాయలు చెల్లింపులు చేశామని, మరో 50 కోట్ల రూపాయలు రెండు రోజుల్లో చెల్లించనున్నామని తెలిపారు. వచ్చేవారం ఇంకా ఎక్కువ మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ,ఐకెపి, పిఎసిఎస్ తదితర సంస్థలు పూర్తిస్థాయిలో సంసిద్ధం కావాలని అన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో అత్యధిక సామర్థ్యం ఉన్న మిల్లులు ఉన్నాయని, అయితే రోడ్లపై ధాన్యం లారీలు ట్రాక్టర్లు ఆగకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైస్ మిల్లులదేనని అన్నారు.


దళారులు జోక్యం లేకుండా చూడాలి
ఎస్పీ శరత్ చంద్ర పవార్

ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితి తీసుకురావద్దని మిల్లర్లతో కోరారు. ధాన్యం సేకరణలో దళారులు ప్రవేశించకూడదని, ఈ విషయంలో మిల్లర్లు అప్రమత్తంగా ఉండాలని. జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్. సూచించారు..

హార్వెస్టింగ్ హాలిడే ఇవ్వండి
మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్

ఇప్పటివరకు తాము 2,83,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, రోజుకు 30000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటున్నామని, వర్షం ఎక్కువగా ఉన్నందున తేమశాతం ఎక్కువగా వస్తున్నదని, మిల్లుల కెపాసిటి ఉన్నంతవరకు నూటికి నూరు శాతం సామర్థ్యంతో కొంటున్నామని, అయితే మిల్లుల వద్ద ఎక్కువ ధాన్యం నిలిచిపోకుండా వారానికి ఒకరోజు లేదా రెండు రోజులు హార్వెస్టింగ్ హాలిడే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల డిఎం హరీష్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొలిటికల్... కోల్డ్ వార్



- అక్రమాలపై పాలకపక్షం నేతల పరస్పర విమర్శలు
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పోస్టులు
- ప్రజా సమస్యలు గాలికి- వ్యక్తిగత కక్షలే ప్రాధాన్యం
- విస్తుపోతున్న పట్టణ ప్రజలు

నవతెలంగాణ- మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో పొలిటికల్ కోల్డ్ వార్ రోజురోజుకూ ముదురుతోంది. అధికార పార్టీ నాయకుల మధ్య ఉన్న విబేధాల కారణంగా ఆధిపత్యం కోసం ఒకరిపై మరొకరు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్న పాలకులే తమ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడగడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా ఆ పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. ప్రజా సమస్యలను గాలి వదిలేసిన పాలకుల తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సమాచారం కోసం చైర్మెన్ వినతి

మిర్యాలగూడ పట్టణంలో అక్రమ కట్టడాల వివరాలు, అనుమతి వివరాలు ఇవ్వాలని ఈనెల 8న మున్సిపల్ చైర్మెన్ సమాచార హక్కు చట్టం కింద టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌కు, సూపర్‌వైజర్‌కు లేఖ రాశారు. పదేండ్లుగా తానే అధికారంలో ఉండి అక్రమ కట్టడాలు, అనుమతించిన వివరాలను అధికారులను అడగడంపై 'దొంగే తాళం దాచిపెట్టి.. నా తాళం పోయింది ఎలా" అని అడిగినట్టు ఉందనే పోస్టులు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. పదేండ్లుగా తానే చైర్మెన్ పదవిని అనుభవిస్తూ ఇప్పటివరకు ఎన్ని ఇండ్లకు అనుమతి ఇచ్చాం? లెక్కలు లేనివి ఎన్ని? ఏమైనా తప్పులు చేశామా? అని గత తప్పులు దొరికితే ప్రజలు వదిలి పెట్టరనే భయంతో అధికారుల మీదికి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు ఒక పుర చైర్మెన్.. ఆయన ఎవరో కనిపెట్టడంటూ మరో పోస్టు రాగా.. మీకన్నా ఎక్కువగా నాకేం తెలుసు సార్ అని చైర్మెన్, కమిషనర్ కార్టూన్లతో వేసిన బ్యానర్లు చక్కర్లు కొడుతున్నాయి. ఆయన ఇచ్చిన పిటీషన్‌కు ఈ వ్యాఖ్యలను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలోని పలు గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో పట్టణ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.

ప్రజా సమస్యలు గాలికి..

అధికార కాంగ్రెస్ పార్టీలో ఓ బడా, ఇద్దరు ప్రజా ప్రతినిధుల మధ్య వివాదం కొనసాగుతోంది. ప్రజా సమస్యలు గాలికొదిలేసి వ్యక్తిగత కక్షలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజల్లో విమర్శలు వినిపిస్తున్నాయి. రెండో స్థాయి ప్రజాప్రతినిధి అధికారంలో ఉండగా.. తన అధికార బలాన్ని ఉపయోగించి అప్పట్లో కౌన్సిలర్‌గా ఉన్న ఓ ప్రజాప్రతినిధి షాపుల సముదాయంపై అక్రమ కట్టడాలంటూ లక్షల రూపాయల జరిమానా విధించారు. కాగా, ఆ కౌన్సిలర్ ప్రస్తుతం బడా ప్రజాప్రతినిధి కావడంతో.. ఇప్పుడు ఆ రెండో ప్రజాప్రతినిధికి చెందిన అనధికారిక దుకాణాలపై నోటీసులు జారీ చేశారు. దీంతో వీరిద్దరి మధ్య వివాదం తారా స్థాయికి చేరింది.



గ్రూప్-3 ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్ శిక్షణ

- మిర్యాలగూడలో 28 పరీక్ష కేంద్రాలు
- 17,18 న పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేతృత్వంలో ఈ నెల 17 18 తేదీలలో గ్రూప్-3 పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 17వ తేదీన ఉదయం మధ్యాహ్నం రెండు పరీక్షలు జరగనుండగా ఈనెల 18న ఉదయం పరీక్ష జరగనుంది. ఆయా పరీక్షలఇన్విజిలేటర్లకు బుధవారం మిర్యాలగూడ కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బయోమెట్రిక్ అభ్యర్థుల నుంచి తీసుకొనే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు, పరీక్షల నిర్వహణ ఆర్సి ఓ వెంకటరమణ, టిజిపిఎస్సి అధికారులు,56 మంది ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హరిబాబు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో మండలంలో గ్రూప్ 3 పరీక్షలకు 28 కేంద్రాలను ఏర్పాటు చేశామని పక్కాడ్బుందీ ఏర్పాట్ల నడుమ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరై అభ్యర్థులకు అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులందరూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు.



మిడ్ డే మీల్స్ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ -హాలియా

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అనుముల మండల విద్యాధికారి కొండా కృష్ణమూర్తికి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకి ప్రైమరీ విద్యార్థులకి 4.90పైసలు, ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 7.45పైసలు, 9 10వ తరగతి విద్యార్థులకు 9.97 పైసలు తో భోజనం పెడుతుందన్నారు. ఇంత తక్కువ నిధులతో విద్యార్థులకు పౌష్టికాహారం ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిడ్‌డే మీల్స్ చార్జీలు పెంచాలన్నారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు కార్తీక్ పవన్ శ్రీకాంత్ వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ రేట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నకిరేకల్ తహసీల్దార్ ఎస్.కె జమీరుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్ మాట్లాడారు. ప్రభుత్వ హాస్టల్‌లో చదివే విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచిన మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సైతం చార్జీలు పెంచాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ నాయకులు కే గోపి, చంద్, వినయ్, రామ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

16 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల 16 నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. కాగా ఈ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ఆలయ నిర్వాహకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో బ్రహ్మదేవర పద్మ, బ్రహ్మదేవర లక్ష్మయ్య, గర్రె వెంకన్న, గర్ర శ్రీనివాస్, నరసింహారావు, వీర్లపాటి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం బి.ఇందిర, కొప్పుల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ నకిరేకల్ మండల మహాసభకు హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను నిలదీసి పరిష్కారానికి పాటుపడేది సీపీఐ(ఎం) అని, కమ్యూనిస్టుల బలోపేతానికి ఇంకా కృషి పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయన్నారు. ఆరు గ్యారెంటీల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తుందని దుయ్యబట్టారు. సీపీఐ(ఎం) కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఆకుల భాస్కర్, సాకుంట్ల నరసింహ, సిహెచ్. నాగమణి, గింజల లక్ష్మి, అక్కినపల్లి సైదులు, ముత్తి రాములు, బండమీది మల్లయ్య, పాలడుగు పరమేష్ ,జిల్లా ఉపేందర్, భిక్షం రెడ్డి ,ఎరుకల అంజయ్య, సైదులు, వంటపాక కృష్ణ, స్వరూప, రంగారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, కూన్‌రెడ్డి నాగిరెడ్డి

నవతెలంగాణ -త్రిపురారం



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, కున్ రెడ్డి నాగిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల 8వ మహాసభ కొప్పు వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమలీ ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ,ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ,బిఎస్ఎన్ఎల్, విమానయానం, ఎల్ఐసి,గనులు, పోర్టు, భూములు, అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా పాలన చేయవలసిన ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతుందని ఈ మతోన్మాద విధానాలపై భవిష్యత్తులో ప్రజలను సమీకరించి చైతన్యం చేస్తామని అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలనికోరారు.లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. .డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని 2న జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి దైద శ్రీను,పెద్దవూర నిడమనూరు మండల కార్యదర్శులు దుబ్బ రామచంద్రయ్య, కందుకూరి కోటేష్, మండల కమిటీ సభ్యులు కొప్పు వెంకన్న, చందనబోయిన రామచంద్రు, గోగుల ఇద్దయ్య, పల్లపు వెంకటయ్య, దైద జానకమ్మ,ఎస్ కే జానీ, నర్సారెడ్డి, అన్నపాక వెంకన్న, వీరారెడ్డిపాల్గొన్నారు.

కొనుగోళ్లు నిలిపేసిన మిల్లర్లు...

రోడ్డెక్కిన అన్నదాతలు

నవతెలంగాణ- వేములపల్లి



గత కొన్ని రోజులుగా రైతులు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయకపోవడంతో ఆందోళనకు దిగుతూనే ఉన్నారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్నప్పటికీ మిల్లర్ల నిర్లక్ష్యం వల్ల రైతులకు తిప్పలు తప్పడం లేదు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం సమీపంలో మిల్లుల వద్ద కొనుగోలు నిలిపియడంతో అన్నదాత మళ్లీరోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ధాన్యం లోడుల ట్రాక్టర్ల రద్దీ తగ్గినప్పటికీ మిల్లర్లు ఏదో ఒక సాకుతో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల రహదారిపై రైతుల ధాన్యం వాహనాలు నిలిచి పోతున్నాయి. లక్ష్మీ గణపతి మిల్లులో ధాన్యం లోడులను తీసుకోకపోవడంతో రైతులు అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై సుమారు అర్థగంటసేపు రాస్తారోకో నిర్వహించారు. కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అవ్వడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు నచ్చజెప్పి, మిల్లు యజమానులతో మాట్లాడడంతో రైతులు శాంతించారు. మిల్లర్లు అందరూ కొనుగోలు చేసినట్లయితే ఈ సమస్య ఉండదని రైతులు వాపోతున్నారు.

రైతాంగానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బాలునాయక్
- సింగరాజు పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -డిండి



రైతాంగానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల పరిధిలోని సింగరాజు పల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులను రిజర్వాయర్ కు సంబంధించిన పనుల వివరాలు, ప్రస్తుతం చేపట్టాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు పేరిట వేల కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కనీసం ప్రాజెక్టుకు నీటివాటా సాధించలేకపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసి దేవేందర్ రావు, నాయకులు యాదగిరి రావు, గోవర్ధన్ రావు, హన్మంతురెడ్డి, వెంకట్ రెడ్డి, జంగయ్య, లింగమయ్య శ్రీను, బద్య, రాజు, లక్ష్మన్, గోపాల్, వెంకటయ్య, వేట వెంకటయ్య, లక్పతి నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ, గడ్డమిది సాయి ఇరిగేషన్ ప్రాజెక్టుల అధికారి శ్రీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ- త్రిపురారం



రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్ముకోని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది అని తెలిపారు. సన్నరకం ధాన్యం కు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా లభిస్తుంది అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన 500 రూపాయల బోనస్ కూడా దక్కుతుంది తెలిపారుధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన తరువాత రైతులు తెచ్చిన ధాన్యం ను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ధాన్యం తేమ శాతం ను పరిశీలించారు. అనంతరం పెద్ద దేవులపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించడం లేదు అని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. వీలైనంత త్వరగా ఈ సమస్య పరిష్కారం చేస్తానని పంచాయతీ సిబ్బందికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీ ఏసీ ఎస్ చైర్మన్ జయరాం నాయక్, డైరెక్టర్లు అనుముల వెంకట్ రెడ్డి, అలివేలు, చెన్నాలు, తహసీల్దార్ ప్రమీల, ఎంపిడిఓ విజయ కుమారి ఏ ఓ పార్వతీ చౌహన్, ఏ ఈఓలు స్వాతి, నాగరాజు, నిడమానూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం. వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకోవాలి

- సబ్‌కలెక్టర్ నారాయణ్‌అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులకు ఇబ్బందులు లేకుండా మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సాంబశివ రైస్ మిల్లులో తనిఖీ నిర్వహించి మాట్లాడారు. ధాన్యం దిగుమతి చేసే సమయంలో రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, లేనట్లయితే మిల్లులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..రైతులు కూడా తమ ట్రాక్టర్లను వరుస క్రమంలో ఉంచి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ రామకృష్ణ,సత్యనారాయణ, డీటీసీఎస్ జావెద్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు టైం స్కూల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-హాలియా



ఈ నెల 16,17,18 తేదీల్లో మెదక్ జిల్లాలో జరగబోయే అండర్ 14 వాలీబాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జెట్టు కు టైం స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి రివెన్ ఎంపికైనట్టు పాఠశాల డైరెక్టర్స్‌నులక రవీందర్‌రెడ్డి, మంద నరేందర్‌రెడ్డి, కత్తి కోటిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాలలో విద్యార్థిని అభినందించారు రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లా కు, పాఠశాలకు పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



- జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వర రావు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో చీఫ్ సూపర్ ఇంటెండెంట్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు రూట్ ఆఫీసర్లకు రీజినల్ కోఆర్డినేటర్ ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా.వెంకటేశులతో కలిసి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17, 18 తేదీలలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు సూర్యాపేటలో మొత్తం 30 పరీక్ష కేంద్రాలు ఉండగా 8,951 విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థుల హాల్‌టికెట్, ఏదైనా గుర్తింపు కార్డును తనిఖీ చేసి పంపాలని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో ఫర్నిచర్, త్రాగునీరు మెడికల్ కిట్ అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని గుర్తు చేశారు.

ఊర చెరువు తూము మూసిన అధికారులు

- నవ తెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్లలోని ఊర చెరువు తూమును గుర్తు తెలియని దుండగులు తీసి నీటిని బయటికి వదులుతున్నారని బుధవారం చెరువు నీరు వృధాగా బయటకు... కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం ఇరిగేషన్ అధికారులు చందుపట్లలోని ఊర చెరువును పరిశీలించి గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి తూమును పూడ్చారు. ఎవరైనా తూమును తీసి నీటిని బయటికి వదిలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. చెరువు తూమును మూయడంపై గ్రామస్తులు, రైతులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం చెరువును పరిశీలించి తూము తెరిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ డీఈ శ్రీనివాసరావు వెల్లడించారు.

ధాన్యానికి రైతులు మద్దతు ధర పొందాలి



- జాయింట్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-హుజూర్ నగర్

రైతులు ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతులు ఐకేపీ కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 310 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిలో 177 కొనుగోలు కేంద్రాలు దొడ్డురకం ధాన్యానికి సంబంధించినవి కాగా 133 కొనుగోలు కేంద్రాలు సన్న రకం ధాన్యం కొనగోలుకు సంబంధించినవని ఆయన తెలియజేశారు. సన్నరకం ధాన్యానికి 2320 రూపాయల మద్దతు ధర తో పాటు బోనస్ 500 కలిపి క్వింటాకు 28 20 ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలియజేశారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు రోజురోజుకు దాన్యం కొనుగోలు వేగవంతం అవుతుందన్నారు వారం రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు రైతులు ఓపిక చేసుకుని ఐకెపి కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు 17% మ్యాచర్ ఉండే విధంగా ఆరబెట్టుకుని ధాన్యం తీసుకురావాలన్నారు ధాన్యం అమ్మిన మూడో రోజున రైతుల ఎకౌంట్లో డబ్బులు వేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాజేశ్వర్ తహసిల్దార్ నాగార్జున రెడ్డి డిటి సివిల్ సప్లై రాజశేఖర్ అగ్రికల్చర్ ఆఫీసర్ స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐకెపీ ధాన్యం రైస్ మిల్లర్స్ తీసుకోవాలి

ఐకేపీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు దించుకోవాలని జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రైస్ మిల్లర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు డివిజన్ వ్యాపితంగా ధాన్యం దిగుబడి వస్తున్నందున రైసు మిల్లర్లు స్పందించి ధాన్యం తీసుకోవాలన్నారు ప్రస్తుతం ప్రైవేట్ ధాన్యం మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం గోడౌన్లలో నిలువ ఉంచినట్లయితే తదుపరి ధాన్యం తీసుకుంటామని మిల్లర్లు జాయింట్ కలెక్టర్కు తెలియజేశారు ధాన్యం కొనుగోలుకు టోకెన్ సిస్టం విధానం అమలు చేస్తామని అధికారులు తెలియజేయగా మిల్లర్లు ఒప్పుకున్నారు ప్రభుత్వం 17శాతం మ్యాచరు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని అధికారికంగా తెలియజేస్తున్నప్పటికీ మిలర్లు మాత్రం రైస్ మిల్లర్స్ మాత్రం 14 శాతం మ్యాచరు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది 17శాతం మ్యాచర్ ఉన్న ధాన్యం కొనుగోలు చేసినట్లయితే తమకు నష్టం వచ్చే అవకాశం ఉందని అనధికారికంగా మిల్లర్లు చర్చించుకుంటున్నట్లు తెలిసింది సమావేశంలో డిఎస్ఓ రాజేశ్వర్ తహసిల్దార్ నాగార్జున రెడ్డి డిటిసిఎస్ రాజశేఖర్ ఏవో స్వర్ణకుమారి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు రైస్ మిల్లర్స్ ఓరుగంటి నాగేశ్వరరావు గుండా శ్రీనివాస్ వాసు దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్



నవతెలంగాణ-నాగారం

అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. బుధవారం నాగారం మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ తనిఖీలలో భాగంగా మండల స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. గంజాయి రవాణా వినియోగం నిరోధించేలా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా అవగాహన కల్పించాలని కోరారు. బాగా పని చేసిన వారికి రివార్డ్స్ ప్రోత్సాహకం ఉంటుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వీర రాఘవులు, సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై ఐలయ్య టీసీఆర్‌బి ఎస్ఐ యాకుబ్, సీసీ సందీప్, అంజన్ రెడ్డి శేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనడంలేదని రైతు నిరసన



నవతెలంగాణ-హుజూర్ నగర్

తన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని ఓ రైతు ధాన్యంలోడు ట్రాక్టర్‌ను రోడ్డుపై నిలిపి నిరసన తెలిపిన ఘటన పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. ఐల సైదులు అనే రైతు తన ధాన్యాన్ని ట్రాక్టర్‌పై తెచ్చి గత మూడు రోజుల నుండి రైస్ మిల్లర్ల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రోడ్డుపై ట్రాక్టర్ ఆపి నిరసన తెలిపాడు. విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ ముత్తయ్య రెవెన్యూ అధికారులు రైతు వద్దకు వచ్చి అతనికి సర్ది చెప్పి మార్కెట్ యార్డులో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఆయన ధాన్యాన్ని తరలించారు.

సన్నిధానంలో అన్నదానం



నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో గల రమేష్ నాయుడు బ్రదర్ స్థలం యందు సన్నిధానంలో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు న్యాయవాది గాలి శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానంగా భాగంగా మూడవ రోజు భానోత్ గోవింద, రామ్ సింగ్, పూర్ణారెడ్డి అన్నదానానికి సహకరించారు. సుమారు 600 మంది స్వాములు అన్నదానంలో పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిజిహెచ్ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో మాక్‌కోవిడ్ డ్రిల్ నిర్వహించారు. ఆసుపత్రి సూపర్ డెంట్‌తో చర్చించి కోవిడ్ ముందస్తు చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు. కోవిడ్ పరీక్షా కేంద్రం 24 అవర్స్ కేంద్రాన్ని ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరగా ఎస్టాబ్లిష్ చేయమని ఆయన సూచించారు. ఆక్సిజన్ గ్యాస్ ప్లాంట్ ను స్టోరేజ్ ప్లాంట్ ను తనిఖీ చేశారు. మైక్రో బయాలజీ ల్యాబ్ ను కూడా తనిఖీ చేసి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ సత్యనారాయణ ,మైక్రో బయాలజీ డాక్టర్ రూతు, రమ్య, డాక్టర్ జనార్దన్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం తిరుమలగిరి, నాగారం మరియు జాజిరెడ్డిగూడెం మండలాలకు సంబంధించిన 60మంది లబ్ధిదారులకు రూ.24,32,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే మందుల సామేలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్, మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ మరియు తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు వెల్లంల నాగరాజు, కోక్యా నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులు సుధాకర్, గుండెపురి గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలకృష్ణ, మర్రికుంట తండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ భాస్కర్, కొట్యా నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులు రామోజీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, కె ఆర్ కె తండా సైదా నాయక్, రాఘవపురం గ్రామ శాఖ అధ్యక్షులు భీమానాయక్, తిరుమలగిరి మండల సేవాదళ్ అధ్యక్షులు దండుగల యాదగిరి, పత్తేపురం సుధాకర్ బోండ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

- తహసీల్దార్ అమీన్ సింగ్



నవతెలంగాణ-మద్దిరాల

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని తహశీల్దార్ అమీన్ సింగ్ కోరారు. బుధవారం మండలంలోని గోరంట్లలో జరుగుతున్న సర్వేను పరిశీలించి మాట్లాడారు. అధికారులు సమగ్ర సర్వేకు సబంధించిన వివరాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పాస్ బుక్ సంబంధించి నెంబర్లను మాత్రమే రాసుకుంటున్నామని, ఎలాంటి జిరాక్స్ కాపీలు తీసుకోవడం లేదని ప్రజల వ్యక్తిగత జీవితానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రభుత్వం చేస్తున్న సర్వే పారదర్శకంగా ఉంటుందని అన్నారు. కులగణనను గ్రామంలో విజయవంతంగా పూర్తి చేస్తామని, అందుకు ప్రజలు సహకరించాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు



- ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-మోతె

గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్నామనీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉర్లుగొండ హుషానబాద బిక్యతండ రాఘవపురం నామవరం గ్రామాలలో అంగన్వాడీ భవనాలకు బీటీ రోడ్లకు గ్రామపంచాయతీ భవనానికి రూ.46 కోట్ల 30 లక్షల నిధులతో పనులకు శంకుస్థాపన చేశారు. ఉర్లుగొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పార్వతి నాగలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ మాజీ చైర్మెన్ లక్ష్మీనారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు కీసర సంతోషి రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటిసి పందిళ్ళపల్లి పుల్లారావు, ఎంపీడీవో ఆంజనేయులు, తహసీల్దార్ సంఘమిత్ర, డీఈ హర్ష, నాయకులు మైనంపాటి గురువారెడ్డి సామ వెంకట్ రెడ్డి, బొడ్డు సాలయ్య, బి నాగమల్లయ్య, కోల లింగయ్య కారింగుల లింగమూర్తి, రమణ, శ్రీనివాస్, గోపాల్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన డీఆర్డీఓ



నవతెలంగాణ-కోదాడరూరల్

అనంతగిరి మండల పరిధిలోని త్రిపురవరం, అమీనాబాద్, అనంతగిరి, శాంతినగర్ గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా డీఆర్డీఓ అప్పారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. సంబంధిత ఏఈఓల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని, సరైన మద్దతు ధర పొందాలని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఆయన వెంట ఆర్టీవో సూర్యనారాయణ, తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీవో షేక్ సుష్మా ఏపీఎమ్ లక్ష్మి డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, సీసీలు లక్ష్మి, యేసు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయంకు ప్రజలు సహకరించాలని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుటకు గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అరవపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలో గల అర్వపల్లి టౌన్ ఫీడర్ మరియు జాజిరెడ్డిగూడెం అగ్రికల్చర్ ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.

గురుకుల పాఠశాలలో డీఈఓ తనిఖీ

- మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి: డీఈఓ అశోక్



నవతెలంగాణ-తుంగతుర్తి

గురుకుల పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి పలు తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పురుగులతో కూడిన భోజనం అందించడంతోపాటు, అకారణంగా విద్యార్థులపై ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీష్ అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు ఫిర్యాదుతో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తోపాటు సొసైటీ అధికారులు పాఠశాలను సందర్శించారు. ఈ మేరకు ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పాఠశాలలో జరుగుతున్న ఘటనలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎందుకు అందించడం లేదని, మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. ఎందుకు అకారణంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విద్యార్థులను కొట్టాడని దీంతో వారి తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాలను సందర్శించి అక్కడ తయారు చేసిన భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వంట సిబ్బందిని పురుగులు ఎందుకు వస్తున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొసైటీ ఏజెన్సీ వారే తమకు సరుకులు సరఫరా చేస్తున్నారని అవి పురుగులు పట్టి నాసిరకంగా ఉంటున్నాయని డిఈఓ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం తోటే ఈ సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు డీఈవో మాట్లాడుతూ పాఠశాలలో జరిగిన వాటిపై సంబంధిత వార్డెన్ తోపాటు ఇన్చార్జి ప్రిన్సిపాల్‌ను సంజాయిషి కోరామని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తమ నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, తాసిల్దార్ దయానందం, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్ లు అంజన్ రెడ్డి, రాజా తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థినులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం మహిళా ఎస్ఐ నీలిమ అన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై విద్యార్థినులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామంలోని స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతకు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని పేర్కొన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీటీం నెంబర్ 8712686056 కు సమాచార తెలియజేయ వచ్చున్నారు. టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ఏఎస్ఐ సాలయ్య, సాయి గౌతమి కళాశాల ప్రిన్సిపల్ యరగాని లక్ష్మయ్య, మహిళా సాధికారత కేంద్రం నుంచి రేవతి, వినోద్, తేజస్విని పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-తుంగతుర్తి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఐకెపి కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్,నాయకులు మూల విజయ రెడ్డి,లింగయ్య,మల్లయ్య పాల్గొన్నారు.

29 నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు



నవతెలంగాణ-చిలుకూరు

ఈ నెల 29, 30, డిసెంబర్ 1తేదీలలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా తృతీయ విజయవంతం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొండాపురం గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను అమలు చేయడంలో విఫలమవుతుందన్నారు. రానున్న రోజులలో కమ్యూనిస్టు పార్టీకే ప్రజలు పట్టం కట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు, మండల కమిటీ సభ్యులు గద్దపాటి కిరణ్ భాష్యం లింగ మల్లయ్య, కొండాపురం మాజీ ఉపసర్పంచి యాదాల వీరస్వామి పాల్గొన్నారు.

రూ.14 లక్షలు అపహరణ !

నవతెలంగాణ-హుజూర్ నగర్

పట్టణంలో ఎస్‌బిఐ బ్యాంకు నుండి నుండి యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి రైస్ మిల్లులో పనిచేస్తున్న గుమస్తా పోలిశెట్టి వెంకటేశ్వర్లు రూ.14 లక్షలను డ్రా చేసుకొని తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో మిర్యాలగూడ రోడ్డు సెంటర్లో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన వద్ద నుండి బ్యాగు గుంజుకొని పరారయ్యారు. ఈ విషయాన్ని 100కు కాల్ చేసి బాధితుడు వెంకటేశ్వర్లు తెలియజేసినట్లు తెలిపారు.

కోదాడ అడ్డాగా.. పశువుల అక్రమ రవాణా దందా !



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ అడ్డాగా పశువుల అక్రమ రవాణా దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగుతోంది. అక్రమార్కులు నోరులేని మూగజీవాలతో వాటి ప్రాణంతో చెలగాటం ఆడుతూ దందా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పశువుల సంతలో రాష్ట్రంలోనే పశువుల క్రయవిక్రయాలకు పేరుగాంచింది. ఆంధ్ర తమిళనాడు కేరళ రాష్ట్రాల నుండి పశువుల పెద్దపెద్ద కంటైనర్లలో కుక్కి వాటి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా మూగజీవాలను కబేళాలకు తరలిస్తూ దళారులు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. పశువులను తరలించాలంటే, సంతలో కొనుగోలు చేసిన, పశువైద్యుల ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా ఉండాలి. అలాగే ఒక్కో వాహనంలో వాహన పరిమితిని బట్టి ఆరు నుంచి పది పశువులు మాత్రమే తీసుకెళ్లాలనే నిబంధనలు ఉన్నా అది అమలుకు నోచుకోవడం లేదు. ఇటీవల పట్టణంలో పశువులను 25కు పైగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని పోలీసులు పట్టుకొని గోశాలకు తరలిస్తున్నట్లుగా తరలించి మరల దళారులకు అప్పగించారు. గతంలో పోలీసులు ఒక పశువుల అక్రమ తరలింపు వాహనం గురించి గుర్తు తెలియని వ్యక్తులు సమాచారం అందించారు. దానిని పట్టుకున్న పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి మధ్యవర్తితో భేరసారాలు ఆడి వదిలివేసినట్లు పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొరకుంట గ్రామ శివారులో ఇండస్ట్రియల్ పార్కులో ఓ గోదాములు పశువులను అక్రమంగా గుట్టుగా కట్టివేసి వాటిని కబేళాకు తరలించాలని చూసే క్రమంలో వాటిని రూరల్ పోలీసులు పట్టుకొని అక్రమార్కులపై కేసు నమోదు చేసి పశువులను గోషాలకు తరలించారు. మునగాల మండలం తాడ్వాయి స్టేజ్ సమీపంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై పెద్ద కంటైనర్ కుక్కిలో అక్రమంగా తరలిస్తున్న ఆవు దూడలను పట్టుకున్న మునగాల పోలీసులు. ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ కి అక్రమంగా తరలిస్తున్న 18 ఆవు దూడలను మునగలు ఎస్సై ప్రవీణ్ కుమార్ పట్టుబడి చేశారు.

రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు చేస్తున్నారా ?

ఇంత పెద్ద ఎత్తున పశువుల అక్రమ రవాణా దందా జరుగుతుంటే.. ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు చేస్తున్నారా అన్న ప్రశ్న తలెత్తుతోంది. పైఅధికారులు రాష్ట్ర సరిహద్దుల్లో ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి అనీ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. పోలీసులు అప్రమత్తతో ఉండి పెద్ద పెద్ద కంటైనర్లను, వాహనాలను తనిఖీలు చేయాలి కానీ అవి రాష్ట్ర సరిహద్దులు దాటిన తర్వాత పట్టుబడడంతో రాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు ఏ విధంగా చేస్తున్నారో అర్థమవుతోందని అని పలువురు తెలుపుతున్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి





నవతెలంగాణ-తుంగతుర్తి

ద్విచక్ర వాహనాలు ఢీకొట్టడంతో ఓవ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని స్టేడియం వద్ద బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గాజుల రాములు(59) మండల కేంద్రంలోని స్టేడియం వద్ద 365 జాతీయ రహదారిపై తన బైక్‌పై తుంగతుర్తి నుండి మద్దిరాల వైపు వెళ్తుండగా అదే సమయంలో దేశగాని ప్రశాంత్ అనే వ్యక్తి తుంగతుర్తి నుండి మద్దిరాల వైపు TS07 FA3210 నెంబర్ గల బైక్‌పై వెళుతూ.. ప్రమాదవశాత్తు వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కూతురు కలరు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు గాజుల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

నవతెలంగాణ

3

యాదాద్రి భువనగిరి

గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

ఆలేరు పద్మశాలీ రాష్ట్రస్థాయి నేతలకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కమిటీలో సముచిత స్థానం ఆలేరుకు కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలేరు మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, పాషికంటి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఆడెపు బాలస్వామిలకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భేతి రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ



అశోక్ , జిల్లా కార్యవర్గ సభ్యులు చిట్టి మిల్ల వెంకటేష్, పద్మశాలి సంఘం పట్టణసీనియర్ నాయకులు కందగట్ల నరేందర్, ఎలగందుల సురేష్, పద్మశాలి సంఘం నాయకులు రాచర్ల నరసింహులు, భోగ వెంకటాచలం , భోగ సంతోష్‌కుమార్ , మంత్రి భాస్కర్ , నారాయణ సిద్ధిరాములు, ఆడెపు పురుషోత్తం, చింతగింది సిద్దులు, చిట్టిమిల్ల సిద్ధిరాములు, నారాయణ శంకర్ పాల్గొన్నారు.

రామన్నపేట ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్‌గా ఈశ్వర్

నవతెలంగాణ-రామన్నపేట

స్థానిక ఏరియాస్పత్రి నూతన సూపరింటెండెంట్‌గా డా.టి.ఈశ్వర్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఇప్పటివరకు ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ బి.వీరన్న ఆరోగ్య కారణాల వల్ల బాధ్యతలనుండి తప్పుకోవడంతో ఆస్పత్రిలో సీనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ ఈశ్వర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు.వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు.



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో జిల్లా నాయకులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు యాదాద్రి జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ తెలిపారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాందేడ్ అసెంబ్లీ అభ్యర్థి మనోహర్‌రావు హంబడే (ఎమ్మెల్యే) గా గెలుపు గురించి వివిధ గ్రామాలలో ప్రచారం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్‌యాదవ్, జమీల్, రహీం, రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్ బిల్డింగ్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో నిర్మించాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని లోతుకుంట పట్టణంలో ఉన్న ఆదర్శ పాఠశాలను బుధవారం సందర్శించి పాఠశాలలోని సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఏర్పాటు చేసిన మోడల్ స్కూళ్ల బిల్డింగ్ వర్క్‌లను పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలన్నారు.బిల్డింగ్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకముందే ప్రారంభించడం వలన తరగతి గదిలో టీచర్లు క్లాస్ బోధిస్తున్న సందర్భంలోనే కోతులు వస్తూ విద్యార్థులను ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు.మోడల్‌స్కూల్‌లోని బాలుర మూత్రశాలలు లేక విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలోని మూత్రశాలలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మైసోల్ల నరేందర్, ఎండి ఫర్దిన్, వనం భాను, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-వలిగొండ

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారము మండల కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వలిగొండ తన నివాసంలో కుటుంబసమేతంగా పాల్గొని కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లకు విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీనాయకులు పాల్గొన్నారు.

సిలివేరు అనిల్‌కుమార్‌కు ఆత్మీయవీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 11 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా సేవలందించి బదిలీపై మండలంలోని



ఇస్కిళ్ళ గ్రామ ప్రాథమికఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. బుధవారం శోభనాద్రిపురం పాఠశాలలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన సిలివేరు అనిల్ కుమార్‌ను విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశాలు, పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు పి.కళావతి, పంచాయతీ సెక్రెటరీ పవన్‌కుమార్, గ్రామ సిబ్బంది శ్రీనివాస్, శ్యామ్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు సరిత, స్వరూపారాణి, ఆశాలు సంతోషి, మాధవి, పూర్వ విద్యార్థి శివప్రసాద్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిధులు పెంచాలి

నవతెలంగాణ-బీబీనగర్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నిధులను పెంచి పెండింగ్‌బిల్లులు వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతలశివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం మండల వనరులకేంద్రం కార్యాలయంలో వినతిపత్రం



అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచిందికానీ వసతిగృహాల విద్యార్థులే మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేస్తారు కావున మధ్యాహ్న భోజన నిధులను కూడా పెంచాలని, పాఠశాలలో ఉన్న మౌలికసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల అధ్యక్షుడు లోకదాస్ పవన్, నాయకులు నిలిగొండ వినయ్, సన్నిరాము, కిరణ్, బన్ని పాల్గొన్నారు.

అంధులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలోని వివేకానంద హై స్కూల్ విద్యార్థులు సేకరించిన విరాళాలకు ఉపాధ్యాయులు సైతం తమ విరాళాలను బుధవారం ఇంట్రోడ్ స్కోచ్ సంస్థ ప్రతినిధి పద్మకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుగుడు మల్లికార్జున్ రూ.1,08,671 అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ చిన్నమొత్తాలే ఎంతో పెద్ద మొత్తమై ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.చిన్నపిల్లలు స్వతహాగా విరాళాలను సేకరించారని తెలిపారు.దానధర్మాలు అనేవి మన సంస్కృతిలో ఒక భాగమన్నారు.దానం చేయడం ద్వారా ఆత్మ సంతృప్తిని పొందుతామన్నారు.వికలాంగులకు, పేద వృద్ధులకు తోచినంత ధనధర్మాలు చేస్తుండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెయిన్‌బో రెస్టారెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో బుధవారం, హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో రెయిన్‌బో రెస్టారెంట్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభిం చారు. అనంతరం ప్రత్యేక పూజల్లో



పాల్గొన్నారు.ఈ సందర్భంగా హోటల్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.మంచి నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు.

శ్రీ కంఠమహేశ్వరస్వామికి పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సూరమాంబ సమేత కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాల్లో భాగంగా బుధవారం గౌడ కులస్తులు మాలధారణ వేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. మామిడి తోరణాలు కట్టారు. దేవతామూర్తుల అలంకరణ, గణపతిపూజ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, గౌడ కులస్తులు తొర్పునూరి వెంకటేశ్‌గౌడ్, మల్లేశం, మున్సిపల్ వైస్‌చైర్మెన్‌బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్, చెవగోని వెంకటేశ్‌గౌడ్, ఎంఎస్.గౌడ్, తొర్పునూరి బాబు, ఉష్కాగుల రమేశ్, ఉడుగు మల్లేశ్, వర్కాల పాండు, తొర్పునూరి శ్రీను, రాజపేట అశోక్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

● **ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-వలిగొండరూరల్

వరి ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోళ్ల వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని అరూర్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని అధికారులతో కలిసి ఆయన సందర్శించారు.ధాన్యం నిల్వలలో తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తొందరగా తూకాలు చేయించి ఎగుమతులు చేసి మిల్లు యజమానులు సకాలంలో దిగుమతులు అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని, వర్షం కురిసే అవకాశాలు ఉన్నందున అధికారులు అలసత్వం చేయకుండా కొనుగోళ్ల వేగవంతం చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు బిల్లులు తొందరగా చెల్లింపులు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సివిల్ సప్లై అధికారులు వనజాత, జగదీశ్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.



కాళోజీ నారాయణరావు వర్ధంతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో పద్మ విభూషన్ కాళోజీ నారాయణ రావు 22వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కాళోజి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ తొలి పొద్దు కాళోజి నారాయణరావు అన్నారు.తెలంగాణ వాడుక భాషలో రచనలు చేసి సాహిత్య రంగంలో విశేష కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ చైర్మెన్,యాదగిరిగుట్ట పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





వైభవంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారిని పురవీధులలో ఊరేగించి ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు.స్వామివారిని అమ్మవారిని భాజా భాజంత్రీలతో కల్యాణమండపం వద్దకు తోడ్కొని వచ్చి తిరు కల్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కన్నులపండువగా నిర్వహించారు.ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులు పాల్గొనగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి కల్యాణవేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. స్వామివారికి కుంభం దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ధర్మకర్తలు, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక మార్కెట్ కమిటీ చైర్మెన్ బీమానాయక్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి,చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, చెరుకు శివయ్య, పలుసం సతీష్, గరిసె రవి, సామ రాంరెడ్డి,బెలిద నాగేశ్వర్, కంకల కిష్టయ్య, చిలుగూరి సత్తిరెడ్డి పాల్గొన్నారు.



● **పారిశుధ్య పనులు**

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలోని భువనగిరి పట్టణం ఎనిమిదోవార్డు జంఖానాలో అత్యంత పురాతనమైన ఖాజీమహల్ దర్గా ప్రాంతంలో ఉసు ఉత్సవాలు పురస్కరించుకొని స్థానిక కౌన్సిలర్ పంగ రెక్కల స్వామి మున్సిపల్ సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించారు. పేరుకపోయిన చెత్త పిచ్చి మొక్కలను జేసీబీ డోజర్ సహాయంతో మున్సిపాల్ సిబ్బంది తీసివేశారు.

11 రోజులపాటు ఉర్సు ఉత్సవాలు.

ఉర్సు ఉత్సవాలు

దర్గాల్లో 11 రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి.ఒక్కో దర్గాలో 3 రోజులు ఉర్సు వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు గంధం ఊరేగింపు, రెండో రోజు దీపారాధన, మూడో రోజు కవాలి, పంకా ఊరేగింపు అన్నదానం నిర్వహిస్తారు.ఈ మేరకు మొదటి రోజు హజీఉల్ హరమైన్ రహమతుల్లాఅలై దర్గాలో గంధం ఊరేగింపు నిర్వహించారు.ఖాజీమహల్లాలోని హజ్రత్ జమాలుల్, బహర్ దర్గా గంధం ఊరే గింపు, కిసాన్‌నగర్‌లోని బురానొద్దీన్‌దర్గాలో గంధంఊరేగింపు, దీపారాధన, సయ్యద్‌షా సోంటేపీర్ గంధం ఊరేగింపు, లాల్‌షా వలీబాబా దర్గాతో పాటు మిగతా దర్గాల్లో వరుసగా ఉర్సు వేడుకలు నిర్వహిస్తారు.పారిశుధ్యపనుల కార్యక్రమంలో కోఆప్షన్‌సభ్యులు ఇట్టబోయిన సబితగోపాల్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,రజిత, జవాన్ నర్సింగరావు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో సామాజికవేత్త గ్రామ అభివృద్ధి ప్రదాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో డాక్టర్ సుమంత్ కంటి దవాఖాన భువనగిరి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం అవసరం ఉన్న వారికి ఉచితంగా కండ్లద్దాలను పంపిణీ చేశారు.డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు విముక్తి కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు చేపడ్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భువనగిరి మండలఅధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.



చట్టం ముందు అందరూ సమానులే

● **జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి**

నవతెలంగాణ-చౌటుప్పల్

చట్టం ముందు అందరూ సమానమేనని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల అండ్ కళాశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఆమె విద్యార్థినులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హక్కులు, చట్టాల గురించి విద్యార్థినులకు తెలిపారు. బాలబాలికలకు కోర్టు ఎల్లవేళలా సహకారం అందిస్తుందని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు చట్టాలు వర్తిస్తాయని తెలిపారు. వ్యాసరచన పోటీల విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఆత్మవిశ్వాసంతో ప్రతి అడుగు వేస్తూ విజయాలు పొందాలని పిల్లల్లో స్ఫూర్తిని



నింపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజిని, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, కార్యదర్శి రాపోలు వేణు, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, సభ్యులు జక్కర్తి శేఖర్, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, బాల్యం వెంకటచలపతి, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, జంగయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థుల్లో మూఢత్వాన్ని ఖండిస్తున్నాం

● **జనవిజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ కొదారి వెంకటేశ్**

నవతెలంగాణ-భువనగిరి

మోత్కూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, నిజామాబాద్ జిల్లా మక్లూరు మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో జరిగిన సంఘటనలపై ఆయా జిల్లా కలెక్టర్లు సత్వరమే స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ కొదారి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్‌ను, శాస్త్రీయదృక్పథాన్ని, పెంపొందించాల్సిన పాఠశాలల్లో/ కళాశాలల్లో మంత్రాలు, చేతబడుల నెపంతో జరుగుతున్న ఉదంతాలు సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు.ఇలాంటి మూర్ఖపు సంఘటనలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని కోరారు. నిజామాబాద్ జిల్లాలో అక్టోబర్ 18న (శుక్రవారం) సీఆర్టీయూగా పనిచేస్తున్న సిబ్బంది బంగారు గొలుసు పోయిందని, గొలుసును పాఠశాల విద్యార్థే తీసిందనే అనుమానంతో, విద్యార్థిని చేతబడులు చేసే మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లి, అంజనం పేరుతో నిమ్మకాయలతో, విద్యార్థి చేతికి పసరు పూసి విద్యార్థుల్లో మూఢత్వాన్ని భయాందోళనలకు గురి చేయడం చాలా విచారకరమన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేతబడి పేరుతో పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, నిమ్మకాయలు ఏర్పాటు చేసిన దుండగులపై ఆయా జిల్లాల కలెక్టర్లు సత్వరమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ)(హెచ్) రాజ్యాంగస్ఫూర్తికి, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధంగా, మూఢనమ్మకాలను ప్రోత్సహించే విధంగా జరిగిన ఈ సంఘటనల్లో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల్లో భయాందోళనలు పారద్రోలి, శాస్త్రీయ అవగాహన పెంపొందించి, విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్‌రెడ్డి, తూపల్లి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు మేకలబాలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను సత్వరమే అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని, విద్య, ఉద్యోగ ఆర్థిక,రాజకీయ రంగాలలో సరైన న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు హైదరాబాద్ బీఆర్కేలో తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై రిటైర్డ్ హైకోర్టు జడ్జితో కమిషన్ డాక్టర్ జస్టిస్ సమీమ్ అక్తర్‌కు భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్ల ఫలాలు జనాభా దామాషా ప్రకారం



దక్కకపోవడంతో రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీ కులాలన్నింటికీ .అందేలా న్యాయం జరగాలన్నారు. అన్ని రంగాలలో సమానవాటా దక్కాలని, అందుకోసం ఎస్సీలలో ఏబీసీడీలుగా వర్గీకరణ జరగాలన్నారు.30 సంవత్సరాల నుంచి న్యాయం కోసం ఉద్యమిస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1999లో వర్గీకరణ అమలుకు గత ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం మూలంగా 2000 సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకు వర్గీకరణను అమలు చేశారన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలైన నాలుగేండ్లలో 23 వేల ఉద్యోగాలు మాదిగ మాదిగ ఉపకులాలకు దక్కాయన్నారు.2024లో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పిన వెంటనే ఉమ్మడి రిజర్వేషన్ చట్టాన్ని రద్దు చేసి ఎస్సీ వర్గీకరణచట్టాన్ని అమలులోకి తీసుకురావాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపంగ చందు ఉన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు రాలేదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఎలాంటి నోటీసులు అందలేదని, కొన్ని దినపత్రికలు వచ్చినట్లు రాశారని అది అబద్ధమని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.బుధవారం జిల్లాకేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కిరణ్‌కుమార్, మండల అధ్యక్షులు జనగాం పాండు విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డికి నోటీసు రాలేదని, ఇంటలిజెన్స్ అదనపుఎస్పీ తిరుపతన్నతో ఫోన్ మాట్లాడి ఫోన్ ట్రైపింగ్ చేశారని, అబద్ధపు ప్రచారాన్ని కొంత మంది కాంగ్రెస్ నాయకులు కావాలని కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల హామీల్లో భాగంగా 6 గ్యారంటీలను చేయనందున ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి ఈ విధమైన కుట్రకు తెరలేపారన్నారు.ఆయన గురించి భువనగిరి ప్రజలందరికీ తెలుసన్నారు. అతను ఎమ్మెల్యేగా ఉన్న పదేండ్ల అభివృద్ధి పై నిరంతరం కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు బబ్లు, ర్యాకల శ్రీనివాస్, రహీం, మహేశ్, సైదులు పాల్గొన్నారు.





108 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

108 లో 108 అత్యవసర అంబులెన్స్ సేవల కోసం ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ , పైలెట్స్ ఇంటర్వ్యూలు యాదాద్రి జిల్లా భువనగిరిలోని వెటర్నరీ హాస్పిటల్‌లో ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, జిల్లా 108 ఇన్‌చార్జి మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూ చేశామన్నారు.

వికలాంగుల సంక్షేమ పాఠశాలలు, ఆశ్రమాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో వికలాంగుల సంక్షేమానికి నిర్వహించబడుతున్న పాఠశాలలు, ఆశ్రమాలు , వివిధ సంస్థలు వికలాంగుల సంక్షేమ చట్టం 2016 ప్రకారంగా రిజిస్ట్రేషన్ చేసుకుని మాత్రమే నిర్వహించాలని మహిళా,శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారి నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఈనెల 30లోపల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆలేరువిద్యార్థుల విజయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో విజయం సాధించగా మండలకేంద్రంలో బుధవారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం దాసరిమంజుల ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. 4వ తేదీ నుండి, ఏడవ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ స్టేడియంలో జరిగిన హాకీ క్రీడా పోటీలలో 17 ఏండ్ల బాలల విభా గములో ముగ్గురు విద్యా ర్థులు విజయం సాధిం చారు. క్రీడాకారులు గడ్డం సందీప్, బిర్రు సాయిగణేష్, నోముల సాయి, మహ



బూబ్‌నగర్‌లో మూడు తేదీ నుండి, ఐదవ తేదీ వరకు జరిగిన అండర్ 17 బాలికల కబడ్డీ విభాగంలో కే దీక్షిత తృతీయ బహుమతి గెలుచుకున్నది.ఈనెల ఆరు నుండి 9 వరకు తుర్కపల్లి మండలం మాదాపూర్‌లో జరిగిన అండర్ 14 కబడ్డీ క్రీడలో చరణ్‌తేజ ద్వితీయ బహుమతిపొందాడు. క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-బీబీనగర్

మండలపరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక్ శిక్షణ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి .నిరూప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.AFCAT,CDSలకు శిక్షణ ఇచ్చుట కొరకు మాథ్స్ అండ్ రీజనింగ్ ఇంగ్లీష్, జనరల్ అవేర్నెస్ అండ్ జనరల్ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు అర్హత ,ఆసక్తి గల అభ్యర్థులు డిసెంబర్ రెండవ తేదీ వరకు కళాశాల ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఇతర వివరాల కోసం 7995010687ను సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | నవంబర్ 14, 2024 | www.navatelangana.com

సమగ్ర కుటుంబ సర్వే వేగవంతం చేయాలి

- నల్గొండ ఆర్డీవో వై అశోక్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని నల్లగొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నార్కట్ పల్లి తాసిల్దార్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సూపర్వైజర్ల వారీగా రివ్యూ నిర్వహించారు. ఇట్టి రివ్యూ లో సూపర్వైజర్లకు పలు సూచనలు చేశారు. సర్వేను సక్రమంగా నిర్వహించి అన్ని రకాల విషయాలను అడిగి ఎన్యూమరేటర్ తప్పులు లేకుండా క్షుణ్ణంగా వివరాలను పూర్తి చేయవలసిందిగా ఎన్యూమరేటర్ లకు సూచనలు చేయమని సూపర్వైజర్లకు సూచించారు . ఈ రివ్యూ సమావేశంలో తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్ రావ్, ఎంపీడీవో, కె ఉమేష్ నయాబ్ తహసిల్దార్. రామకృష్ణ, ఎంఈఓ నరసింహ, ఎంపిఎస్ఓ, మల్లికార్జున్ ఆర్ఐ, తరుణ్ పాల్గొన్నారు.

సదిష టాలెంట్ టెస్టులో సత్తా చాటిన అభినయశ్రీ




నవతెలంగాణ-చిట్యాల

సదిష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణితంలో నిర్వహించే సదిష టాలెంట్ టెస్ట్‌ను ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా వివిధ సెంటర్లలో, మహారాష్ట్రలోని నాందేడు, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు సెంటర్లలో నిర్వహించి 70 మందిని సెలెక్ట్ చేశారు. ఈ టెస్టులో నేరడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పాలకురి అభినయశ్రీ సెలెక్ట్ అయ్యింది. తనకు సదిష ఫౌండేషన్ వారు కార్పొరేట్ స్థాయి కాలేజీలలో రెండేళ్ల ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్‌లో ఉచితంగా చదివిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రామ్మోహన్, గణిత ఉపాధ్యాయులు దాసరి శ్రీరాములు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినయశ్రీ'ని అభినందించారు.

నల్లగొండలో మౌలిక వసతులపై ప్రణాళిక రూపొందించండి

- మున్సిపాలిటీ సమీక్ష సమావేశంలో
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ మున్సిపాలిటీలో పూర్తిస్థాయిలో కావాల్సిన మౌలిక వసతులపై ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపాలిటీపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీలో నూతన డంపింగ్ యార్డ్ నిర్మాణానికి స్థలాన్ని చూడాలని, స్లాటర్ హౌస్ నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఎక్కడా ఓపెన్ డ్రైనేజీ లేకుండా చూడాలని, పట్టణం చుట్టూ మినీ డంపింగ్ యార్డ్‌లు ఏర్పాటు చేయాలని అలాగే నల్గొండ మున్సిపాలిటీలో పారిశుధ్యంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే కార్యక్రమాన్ని కొనసాగించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ కార్యాలయంలో 30 కోట్ల రూపాయల వ్యయంతో నూతన బ్లాక్ ను నిర్మించేందుకు ఇదివరకే మంజూరు చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా టెండర్లను పిలిచి 6 నెలల్లో ఈ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డైట్ కళాశాల ముందున్న శిథిలావస్థలో ఉన్న ప్రహరీని పూర్తిగా తీసేసి కొత్త ప్రహరీ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పట్టణంలో మొత్తానికి సెంట్రల్ లైటింగ్ ను పూర్తి చేయాలన్నారు.వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ప్రతిరోజు ప్రతి ఒక్కరికి వంద లీటర్ల తాగునీటిని అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలని, ఇదివరకే పట్టణంలో పాత వాటర్ ట్యాంకులు 16 ఉండగా ,అమృత్ లో మరో 10 కొత్త ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఇందుకు తగ్గట్టుగా స్టోరేజ్ కెపాసిటీ పెంచి తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు .త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం నాటికి అన్ని ప్రతిపాదనలతో సిద్ధం చేసి సమర్పించాల్సిందిగా ఆదేశించారు. అలాగే హాలియా మున్సిపాలిటీకి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు ,అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు నాగర్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ని సంప్రదించి డిపిఆర్ ను రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి మిర్యాలగూడ శాసనస సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే తన ధ్యేయం..

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఉద్యోగ ,ఉపాధి, పెన్షన్ మంజూరి తదితర అంశాలపై ఎక్కువ మంది మంత్రికి ఫిర్యాదులను సమర్పించారు .ఈ సందర్భంగా మంత్రి నల్గొండ సెంట్రల్ లైబ్రరీకి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే పుస్తకాలను లైబ్రరీ సెక్రెటరీ బాలమ్మ,లైబ్రేరియన్ నాగయ్య లకు అందజేశారు. అంతేకాక పెద్ద సూరారంకు చెందిన విశ్రాంత హాస్టల్ వెల్ఫేర్ అధికారి వెంకటరామిరెడ్డి కుమారుడు డాక్టర్ఏడుదొడ్ల సూర్యప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మౌనికలు అదే గ్రామానికి చెందిన బీటెక్ 2 వ సంవత్సరం చదివే విద్యార్థి ముసుకు సుమన్ కు 40 వేల రూపాయల విలువ చేసే ల్యాప్ టాప్ ను ఇవ్వగా మంత్రి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో.మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ తదితరులు ఉన్నారు.

పురుషుల వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలు



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరు వేదికగా ఈనెల 30 నుండి డిసెంబర్ 3వ తారీకు వరకు జరగనున్న అంతర విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంజీయూకు ప్రాతినిధ్యం వహించనున్న విద్యార్థులు. బుధవారం ఎంపిక చేశారు. 102 కేజీల కేటగిరి-దాసరి జయషీల్ ఎంజియూ ఇంజనీరింగ్ కళాశాల, అభినయ్ 96 కేజీ ఆర్ట్స్ కళాశాల ఎంజీయూ , ముకర్రం 89 కేజీలు విజేత మిర్యాలగూడ, 81 కేజీల కేటగిరిలో సింహాద్రి ఆర్ట్స్ కళాశాల, యశ్వంత్ శ్రీకృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, 73 కేజీల కేటగిరీలో ఉమర్ ఫరూక్ ఆర్ట్స్ కళాశాల, 61 కేజీల కేటగిరిలో వికాస్ గోపాలకృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, 55 కేజీల కేటగిరిలో షేక్ హఫీజ్ ఎన్జీ కళాశాల ఎంపికైనట్లు స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ డా హరీష్ కుమార్ తెలిపారు. వీరు 7 కేటగిరిల్లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికల్లో ఎంజీయూ పీడీ డా. రామావత్ మురళి, సెలెక్టర్లు ఎండి అష్రఫ్ అహ్మద్, కార్తీక్ పాల్గొన్నారు.

డాక్టర్ ప్రభాకర్‌కు ఘనసన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

30 ఏండ్లుగా ఆలేరు పట్టణ, నియో జకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ మె రుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కే.ప్రభాకర్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇం డియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్‌ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణకమిటీ అధ్యక్షులు పోరల్ల.సతీష్, ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నె సంతోష్, మైల వెంకటేష్, దూడల రాజశేఖర్, శికిలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓటింగ్‌పై అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-అర్వపల్లి

మండలం కేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ లో ఎన్నికలు విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఓటింగ్ పద్ధతి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ చిన్నారులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించే విధంగా పాఠశాలలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగి ంచుకోవాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పులిజాల వేణు గోపాల్‌రావ్, ప్రధానోపాధ్యాయులు అనంతోజు వీరాచారీ, ఉపాధ్యాయ బృందం కార్యదర్శి మొగుళ్ళ మహేష్ గౌడ్, ఉపాధ్యాయులు రమేష్,వెంకన్న,సిద్దు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నప్పుడు అండగా ఉండాలి



నవతెలంగాణ-మునుగోడు

ఆపదలో ఉన్న కుటు ంబానికి అండగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కొంపల్లి మాజీ సర్పంచ్ జాల వెంకన్న యాదవ్ అన్నారు. ఇటీవల కొంపెల్లి గ్రామానికి చెందిన భీమనపల్లి నరసింహ తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం దశదిన సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక తోడ్పాటును అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మాదరగోని యాదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య ,జీడిమెట్ల పిచ్చయ్య, భీమనపల్లి రామలింగయ్య , జాల గిరి, జాల నరసింహ, జాల వెంకటేష్ , బిజన్ కుమార్, సుక్క శ్రీశైలం, బోయపర్తి సంజీవ, జీడిమెట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

'నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు'

నవతెలంగాణ-కోదాడటౌన్

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని ఎస్ఆర్ఎం పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి అన్నారు. బుధవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు అలరించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ పాఠశాలలో సరైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రంగురంగు చీరలతో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

29న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ఈ నెల 29న సూర్యపేటలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుల దండ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు ఎస్ మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆవిరే అప్పయ్య మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, దామోదర్ రెడ్డి, ఉపేందర్ నూకల గిరి ప్రసాద్‌రెడ్డి, చంద్రయ్య, యాతాకుల మల్లయ్య, గంపల ఎల్లయ్య, చక్రయ, ఎరుకల నాగరాజు, నవీన్, రవి, మహేష్ మాలావిజయ్ రెడ్డి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలు పెంచాలి



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్‌ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలు పెంచాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం హాస్టల్లో చదివే విద్యార్థులకు మేస్స్ చార్జీలను పెంచి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలు పె ంచకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మీద దృష్టి సారించి మెనూ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాయ్స్‌కి బాత్రూంలు, కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రంగ, శివ, నవీన్, నాగు తదితరులు పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి తప్పుడు సమాచారం ఇవ్వకండి

- కమిషనర్ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వకండని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. సర్వే ప్రక్రియలో భాగంగా బుధవారం స్థానిక 41వ వార్డులో కౌన్సిలర్ యండి షఫీ ఉల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా సర్వే సమయంలో గతంలో అందుబాటులో లేకుంటే ఇప్పుడు కూడా నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ సత్యారావు, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, గౌస్ ఉద్దీన్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్ మనోజు వార్డ్ ఆఫీసర్లు యాదగిరి పాల్గొన్నారు.

ధాన్యం వేగవంతం చేసి పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి 20 రోజుల్లో ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు జరుగు తుందని జాయింట్‌కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలో జూలూరు ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్న కొనుగోలు చేస్తున్నామని తెలిపారు రైతులు కష్టపడి పండించిన పంటను మార్కెట్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఆరు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం రావొచ్చని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారన్నారు. అందులో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు. ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకున్నారని తెలిపారు. మిగిలిన మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరిస్తు న్నామన్నారు. ఇంతకన్నా అధికంగా ఉన్న ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా ఉం దన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.మండలంలో కొన్ని కొనుగోలు కేంద్రాల్లో కొంత ఇబ్బంది కలుగుతుందని, మిగతా కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. కొనుగోలు చేసిన వెంటనే రైతులు అకౌంట్‌లో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి,తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఏవో శైలజ,సీఈఓ నర్సింహ, ఏఈఓ మానస, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు బోనాల మహేశ్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన బోనాల మహేశ్ పేద కుటుంబంలో పుట్టి విద్యా, వినయాలు ప్రభుత్వ పాఠశాలలో నేర్చి సోషల్ వేల్ఫేర్ భువనగిరి లో ఇంటర్మీడియట్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి మాస్టర్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వారు నిర్వహించే జాతీయస్థాయి నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో పీహెచ్‌డీ అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ బీ సునీల్‌కుమార్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫీషియోలాజికల్ వేరియబుల్ అమొయింగ్ కబడ్డీ ప్లేయర్స్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ' అను అంశాన్ని ఎంచుకొని, అధ్యయన పత్రాలు యూనివర్సిటీకిసమర్పించారు. పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యవిభాగంలో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం వలిగొండ మండలంలోని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఈ పరిశోధన పూర్తి చేయడంలో సహకరించిన ప్రొఫెసర్ లక్ష్మీ కాంత్ రాథోడ్ మాజీ వీసీ పాలమూరు యూనివర్సిటీ, ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ప్రొఫెసర్ దీప్లా ఐయూటీ సెక్రెటరీ, రీసెర్చ్ స్కాలర్స్‌కు, ప్రొఫెసర్లకు, తల్లిదండ్రులకు, మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన పట్టణంలోని దండుమల్కాపురం ఆందోళ్ మైసమ్మ వద్ద బుధవారం చోటుచేసుకుంది. చౌటుప్పల్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం...రంగారెడ్డి జిల్లా అబ్దుల్‌పూర్‌మెట్‌కు చెందిన బర్రె అభిలాష్‌కుమార్(24), అతని స్నేహితుడు షేక్ రుమన్ బైక్‌పై అబ్దుల్‌పూర్‌మెట్ నుండి చౌటుప్పల్ వైపు వస్తుండగా మార్గమధ్యలో దండుమల్కాపురం శివారులో విజయవాడ వైపు వెళ్తున్న గుర్తి తెలియని వాహనం వెనక నుండి ఢీకొట్టింది. ఈ ఘటనలో అభిలాష్ కుమార్ మృతి చెందాడు. షేక్‌రుమాన్‌కు గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వా స్పత్రికి తరలించారు. పోలీసులుకేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించాలి

- జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందించి ఆదర్శ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గా తీర్చిదిద్దుదాం అని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం నార్కట్ పల్లి మండలం ఎడవల్లి గ్రామంలో గల ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌గా తీర్చి దిద్దడానికి నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అంది ంచాలని దాని కొరకై సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు అదేవిధంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ఉన్న మందుల నిలువ కేంద్రాన్ని పరిశీలించారు. అసంక్రమిత వ్యాధుల నివారణకై ఇచ్చు మందుల నిలవలను పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో నిర్వహించు రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించి మార్గదర్శకం చేశారు. ఆశా కార్యకర్త పొందుపరిచే రిజిస్టర్లను పరిశీలించారు.. వీరి వెంట జిల్లా శిక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణకుమారి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ పి శ్రీహరి ఆదిత్య సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఎస్. లావణ్య మండల ఆరోగ్య పర్యవేక్షకులు టి. మధుసూదన్, ఆరోగ్య కార్యకర్తలు జై వీరమ్మ బి నాగమణి ఆశా కార్యకర్త బి పద్మ పాల్గొన్నారు.

ట్రామా కేర్ సెంటర్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలో 65 వ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్(అత్యవసర వైద్య సేవ కేంద్రం) ఏర్పాటుచేసేందుకు నిర్దేశించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. మండలంలోని పామనగుండ్ల గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై సర్వేనెంబర్ 93 లో ఏర్పాటు చేయనున్న ట్రామా కేర్ సెంటర్ భూమికి సంబంధించిన వివరాలను తహసిల్దార్ ప్రసాద్‌ని అడిగి తెలుసుకున్నారు. హైదరాబాదు-విజయవాడ 65వ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ నిర్మించేందుకు చర్యలు తీసుకు ంటున్నట్లు తెలిపారు. ఆమె వెంట ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంపీఓ చింతమళ్ళ చలపతి, ఆర్ఐ కుమార్ రెడ్డి ఉన్నారు.

చిట్యాల : మండల పరిధిలోగల 65వ జాతీయ రహదారి వెంట ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నందున ప్రమాద కేర్ సెంటర్ ని ఏర్పాటు చేయడం కోసం ఎకరం భూమి అవసరం ఉన్నందున బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి గుండ్రంపల్లి రెవెన్యూ పరిధిలో గల 485 సర్వే నెంబరు , పెదకాపర్తి రెవెన్యూ పరిధిలోని 201 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూములను పరిశీలించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ కృష్ణ నాయక్ ఉన్నారు.

పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పూర్వ విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని రిటైర్డ్ ఎంఈఓ అయిలరాంనర్సయ్య అన్నారు. ఆలేరు మండలం శారాజీపేట ఉన్నత పాఠశాలలో 10 వతరగతి చదివిన 1979-80 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు 44 సంవత్సరాల అనంతరం కలుసుకోవడం, ఆత్మీయ, అనురాగాలను పం చుకోవడమే నన్నారు. ఇలాంటి వేడుకల వలన ఆత్మ సంతృప్తి కలుగుతుందని పేర్కొన్నార. పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పూర్వ విద్యార్థులకు సూచించారు. అనంతరం గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజిరెడ్డి, ఇలాకాంతం, సుదర్శన్ పూర్వ విద్యార్థులు కురాకుల రాములు, వాసుదేవరాజు, భారతమ్మ, కేకే రాములు, రవీందర్, భిక్షపతి, వై రాములు పాల్గొన్నారు.

వాగును పూడ్చడంతో ఎడారిగా మారనున్న పలు గ్రామాలు

- పూడ్చివేయబడిన వాగు వద్ద సైదాపురం, మాసాయిపేట గ్రామస్తుల ఆందోళన



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

వాగును పూడ్చడంతో సైదాపురం, మాసాయిపేట, బహుపేట, కుమ్మరిగూడెం, యాసోజు గూడెం, మైలారిగూడెం చెరువులు ఎండిపోయి ఎడారిగా మారుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం బుధవారం, సైదాపురం శివారులో పూడ్చివేయబడిన వాగు వద్ద సైదాపురం, మాసాయిపేట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. వాగును పూడ్చివేసి ఆక్రమణకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు చేపట్టి వాగును తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.మల్లయ్య, సైదాపురంవాగును పూడ్చి పొలంలో కలుపుకుందామని చూశారు.

నక్షలో ఉన్న కాల్వను నిర్మించి చెరువులో నీళ్ళు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



ఎగ్గిడి నరసయ్య, సైదాపురం

నేను పుట్టక ముందు నుంచే ఇక్కడ కాల్వ ఉంది. కాలువను పునరుద్ధరించి సైదాపురం చెరువు నింపాలి. సైదాపురం చెరువు నింపుకుంటానే అన్నదాతలకు బతుకుదెరువు ఉంటుంది. ఎంత పోరాటం చేసి అయినా సరే కాలువను తీసుకుంటాం.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీఓ



నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

మండలంలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆర్డీవో వేణు మాధవరావు తనిఖీ చేశారు. కాంటాలను పరిశీలించి తూకం సరిగా వేస్తున్నారా లేదా అని రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ వివరాలు, రైతు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ధాన్యం తూకంలో తేడా లేకుండా కచ్చితత్వం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఏపీఎం మంజుల, ఆర్ఐ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఫైల్స్ పరిశీలన..

అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండింగ్ ఫైల్స్‌పై ఎమ్మార్వో, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఫైల్స్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ వినోద్ కుమార్‌కి సిబ్బందికి సూచించారు.

చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

చట్టసభల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని భారత జాతీయ మహిళా సమైక్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. బుధవారం కాశంపేట గ్రామంలో జాతీయ మహిళా సమైక్య సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలకు అణిచివేతకు గురవుతున్నారని రెండవ తరగతి పౌరులుగా చూడబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై రోజురోజుకు దాడులు అత్యాచారాలు, గృహహింసలు, పెరుగుతున్నాయని వీటిని అరికట్టటానికి బలమైన చట్టాలు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కాసింపేట గ్రామ కార్యదర్శి పొదిల లింగయ్య, సంఘం జిల్లా నాయకురాలు పొదిల వెంకటమ్మ, సోమశెట్టి జయమ్మ, పొదిల సంధ్య, పొదిల నాగమణి, సోమ శెట్టి రాణి, వెంకటమ్మ జ్యోతి, రామ నర్సమ్మ, సునీత, అనిత మంగమ్మ పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మఠ్రిగూడ

డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడ లో జరిగే 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్ర ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వలన పారిశ్రామిక,వ్యవసాయ రంగం తీవ్రంగా దివాలా తీసింది అన్నారు. ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం అదాని,అంబానీ వంటి కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు.జిల్లాను సస్యశ్యామలం చేసే డిండి ఎత్తిపోతల పథకంకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి,వివిధ ప్రభుత్వం శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.కార్మికులకు కనీస వేతనం 26,000,ఈఎస్ఐ,పిఎఫ్,సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య,చెల్లం ముత్యాలు, గడగూటి వెంకన్న, సల్వోజు రామలింగాచారి, నామ సైదులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం నవంబర్ 14, 2024 www.navatelangana.com

రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-చింతలపాలెం

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడినట్టుగా ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దొండపాడు, కొత్తగూడెం గ్రామాలలో అక్రమంగా రేషన్ బియ్యం సేకరిస్తున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో దొండపాడు గ్రామానికి పోలీస్ సిబ్బందితో కలిసి వేల్లగా అక్కడ రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్న వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోయినారని, వారు వెళ్లిపోయే క్రమంలో వారి వెంట తెచ్చుకున్న ఆటో ఏపి16టి 8195 అక్కడ వదిలి పారిపోయినారు. అట్టి ఆటోలు రెండు క్వింటాల రేషన్ బియ్యం ఉన్నట్టు తెలిపారు. కొత్తగూడెం తండాలో సైదా ఇంటి వద్ద రేషన్ బియ్యం నిల్వ చేసి ఉన్నది అన్న సమాచారం రావడంతో వెళ్లగా సుమారు ఎనిమిదిన్నర క్వింటాల నిల్వచేయబడి ఉన్నవి రేషన్ బియ్యం, నిల్వచేసిన వ్యక్తి వివరాలు తెలుసుకొనగా అతని పేరు గుగులోత్ నాగరాజుగా తెలిపారు.

విద్యార్థులను కొట్టి, బింగీలు తీపిస్తున్న టీచర్లు

నవతెలంగాణ-త్రిపురారం

విద్యార్థులను బెత్తం తో కొట్టి బింగిలు తీపిస్తున్న ఆల్ఫా ప్రైవేట్ పాఠశాల యజమాన్యం పై తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా ప్రైవేట్ పాఠశాలలో మొదటి తరగతి చదువుతున్న కొల్లి మోక్షిత్ అనే విద్యార్థి జామెట్రీ బాక్స్ ను కింద పడేసినందుకు టీచర్ మొక్షిత్ ను కొట్టడంగాతో వాతలు వచ్చాయి. మరొక టీచర్ ఏడు గురిని బింగిలు తీయించడంతో నడవలేకుండా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై బుధవారం మండల విద్యాశాఖ అధికారికి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మండల విద్యాశాఖఅధికారి ఆల్ఫా పాఠశాలకు వెళ్లి విషయం తెలుసుకున్నారు. విద్యార్థులను బెత్తం కొట్టడం, బింగీలు తీయించడం నిజమే అన్నారు. పాఠశాలలో విద్యార్థులను మానసికంగా శారీరకంగా శిక్షించడం తగదు అన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యా శాఖ అధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు మండల విద్యా శాఖ అధికారి రవి కుమార్ తెలిపారు.



మిర్యాలగూడకు పోటెత్తిన ధాన్యం

- 3.10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



వానాకాలం సీజన్ ధాన్యం మిర్యాలగూడకు పోటెత్తుతుంది. ఈ సీజన్‌లోఅత్యధికంగా సన్నాలు సాగు చేయడంతో ఆ పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు మిల్లుల బాట పట్టారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరతోపాటు బోనస్ రూ.500 అందిస్తామని చెప్పినప్పటికీ 17శాతంతేమ నిబంధనలు పెట్టడం వల్ల రైతులు కొనుగోలుకేంద్రాలకు వెళ్లకుండా తమ ధాన్యాన్ని మిల్లులకుతరలించి అమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు 88 మిల్లుల్లో 3.10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంకా 3లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనాలో ఉన్నారు. ప్రధానంగా ఆదివారం 3వేల ట్రాక్టర్ల ధాన్యం ఒక్కసారిగామిర్యాలగూడకు వచ్చాయి. బుధవారం 5 వేల ట్రాక్టర్లకు పైగా ధాన్యం రావడంతో కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. నల్లగొండతోపాటు సూర్యాపేట, భువనగిరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున సన్నరకం ధాన్యం వస్తున్నాయి. వేరే ప్రాంతాల్లో సన్నరకాలకు సరైన ధర ఇవ్వకపోవడం, మిర్యాలగూడలో ధర పెంచి ఇవ్వడంతో రైతులందరు మిర్యాలగూడలోని మిల్లుల్లో ధాన్యం అమ్ముకునేందుకు పెద్ద ఎత్తున వస్తున్నారు. అంతేకాకుండాబంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొనడం, బుధవారం మబ్బులతో కూడిన వాతావరణం ఉడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే కోతలు కోసి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో కూడా మిల్లులకు ధాన్యం భారీ ఎత్తున వచ్చే అవకాశం ఉంది.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తాం-

గౌరుశ్రీనివాస్ (మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్అధ్యక్షుడు)



ఆధునీక టెక్నాలజితోపాటు సన్నాలకు ధర ఎక్కువగా ఇవ్వడంతో మిర్యాలగూడలోని మిల్లులకే ఎక్కువ మొత్తంలో ధాన్యం వస్తుంది. నల్లగొండతోపాటు సూర్యాపేట, భువనగిరి జిల్లాల నుంచి ధాన్యం ఎక్కువగా వస్తుంది. మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నాం. మా వద్ద ఉన్నసైలోస్‌లో ధాన్యం నిండిపోయి ఉంటున్నాయి. అది ఖాళీ కావాలంటే కనీసం 9 నుంచి 12గంటల సమయం పడుతుంది. ఈ వ్యత్యాసం కారణంగా ధాన్యం కొనుగోలు, దిగుమతి చేసుకోవడంలో కొంత ఆలస్యం జరుగుతుంది. బుధవారం ఒక్కరోజే సుమారు 5వేల ట్రాక్టర్లకు పైగా ధాన్యం వచ్చింది. సైలోస్ నిండి ఉండడం వల్ల అది ఖాళీ అయ్యేందుకు వారానికి రెండు రోజులు వరికోతలు నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నాం. రైతులు సంయమనం పాటిస్తే వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.

రైతులకు ఇబ్బందులు కలిగించం

నారాయణ్అమిత్(సబ్ కలెక్టర్)



మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న మిల్లుల్లో ధాన్యంకొనుగోలు చేసేలా పూర్తి చర్యలు తీసుకుంటున్నాం. ఏరోజుకారోజు ధాన్యాన్ని కొనుగోలు చేసి దిగుమతిచేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిరోజుమిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు చేయిస్తున్నాం.మద్దతు ధర అందేవిధంగా మిల్లర్లపై ఒత్తిడితీసుకొస్తున్నాం. మిల్లుకు వచ్చిన ప్రతి గింజను మిల్లర్లుకొనుగోలు చేసేలా చూస్తాం. రైతులకు ఇబ్బందులుకలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

రైతులు దళారులను నమ్మి మోసపోవొద్దు

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి
- ఎమ్మెల్యే కార్యక్రమంలో కనిపించని ఐకేపీ కేంద్ర అధికారి సీసీ ఏసు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె బుధవారం పరిశీలించి మాట్లాడారు. ఏ రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. పండించిన ప్రతి గింజనీ, రంగుమారిన కూడ ప్రభుత్వం కొనగోలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి,ముస్కు శ్రీనివాసరెడ్డి,బుర్ర పుల్లారెడ్డి, ముత్తినేని కోటేశ్వరరావు, బాబు నాయక్, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, కీతా లక్ష్మీనారాయణ, బోడపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యక్రమంలో కనిపించని ఐకెపి కేంద్ర అధికారి సీసీ ఏసు



నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితర అధికారులు బుధవారం పరిశీలించగా.. ఐకెపి కేంద్ర నిర్వహణ సంబంధిత అధికారి ఏసు హాజరు కాకపోవడం పలు విమర్శలకు దారితీసింది. అధికారి గతంలో కూడా ఇదే తీరుగా వ్యవహరించినట్లు పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహాసభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. సూర్యాపేట పట్టణంలో ఈనెల 29న భారీ ప్రదర్శన మరియు బహిరంగ సభ, 30న, డిసెంబర్ 1న ప్రతినిధుల మహాసభలు జరుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో వఫలమైందన్నారు. ఈ మహాసభ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, సిఐటియు జిల్లా కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, సాంబయ్య, లక్ష్మీ లింగమ్మ, పర్వతాలు, వీరయ్య, వీరస్వామి, వెంకటి, వేణు, వీరబాబు, తిరపయ్య. వెంకన్న, గోవిందు, కిషోర్ పాల్గొన్నారు.

రైతులకు నేటి నుండి టోకెన్లు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల పరిధిలోని రైతులకు నేటి నుంచి అనగా ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మిర్యాలగూడ రైస్ మిల్లులలో ధాన్యం అమ్ముకోవాల్సిన రైతులకు చిల్లేపల్లి చెక్ పోస్ట్ దగ్గర టోకెన్ ఇస్తున్నట్లు మండల వ్యవసాయధికారి జావేద్ తెలిపారు. ఎవరైతే రైతులు పూర్తిగా గింజ ఏర్పడిన తర్వాత, తాలు మరియు ఇతర చెత్త లేకుండా నీటుగా కోసుకొని ట్రాక్టర్లలో బోరియాలలో వేసుకొని వచ్చినటువంటి రైతులకు మాత్రమే టోకెన్ ఇవ్వడం జరుగుతుంది. రైతులు వచ్చేటప్పుడు మీ యొక్క పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని రావాలన్నారు .ఒకవేళ రైతు మిత్రులు ఎవరైనా సరే పూర్తిగా గింజ ఏర్పడకుండా పచ్చి వడ్లని కోసుకొని వస్తారో అటువంటి రైతులకు టోకెన్ ఇవ్వడం జరగదన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి

పోరాడిన గోద యాదగిరి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి గోద యాదగిరి అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు గోదా యాదగిరి 25వ వర్ధంతిని సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో ఉదయము యాదగిరి స్మారక స్థూపం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన వర్ధంతి సభకు సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఆరుట్ల రామచంద్రారెడ్డి కమల దేవి నాయకత్వంలో సీపీఐలో గోదయాదగిరి చేరి గుట్టను కేంద్రంగా చేసుకొని పట్టణ సమస్యలతో పాటు గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీసుకొని ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు.ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెంకృష్ణ,బండి జంగమ్మ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య,సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయినమహేందర్, ఏఐటీయూసీ జిల్లాఅధ్యక్షులు గోరేటిరాములు,సీపీఐ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు,పేరబోయిన బంగారి, చెక్కవెంకటేష్, కొల్లూరి రాజయ్య, వేషాల అశోక్, ఎల్లంకి మహేష్, అన్యమైన వెంకటేష్, చిగుళ్ల లింగం, మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరె పుష్ప, మునికుంట నరసమ్మ,మద్దూరి భాగ్యమ్మ,ముక్కెర్ల పెంటయ్య, ఇంజహేమలత,మాటూరు మల్లయ్య పాల్గొన్నారు.

నేడు సహకార బ్యాంకు వారోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-కేతెపల్లి

సహకార బ్యాంక్ వారోత్సవాల లో భాగంగా నేడు కేతపల్లి మండల కేంద్రం లో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ప్రారంభించనున్నామని సహకార సంఘం చైర్మన్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. కావున అందరూ ఏసిఎస్ డైరెక్టర్ లు రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్, కాంగ్రెస్ నాయకులు ప్రతీ ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

ప్రతి రైతు మద్దతు ధరను పొందాలి

- ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



ప్రతీ రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరణు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎంసి కోటి రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలం లోని వెనిగండ్ల రాజన్న గూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరకోరా గా దళారులను నమ్మి ధాన్యం అమ్మోకోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో అమ్ముకోవడం ద్వారా మద్దతు ధర తోపాటు ప్రభుత్వం అందిస్తున్న ఐదు వందల రూపాయల బోనస్ కూడా అందుతుందన్నారు. మిల్లర్లు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలో అన్ని మిల్లర్ల యాజమాన్యలతో మాట్లాడి రైతులకు న్యాయం చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, కొప్పోలు రామరావు,పోలే డేవిడ్, నందికొండ మట్టా రెడ్డి, ముంగి శివ మారయ్య,పోలే రవి, నర్సింగ్ విజయ్ కుమార్, మేరెడ్డి వెంకట రమణ, పగిళ్ల శివ, అలంపల్లి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిపించండి

నవతెలంగాణ-నాంపల్లి



మార్చిలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగువెల్లి నర్సిరెడ్డి ని రెండవసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ సంఘం నాయకులు గేర నరసింహ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఆ సంఘం మండలం మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం, సామాజిక స్పృహ తో ముందుకు వెళ్తున్న సంఘం యూటీఎఫ్ అని అన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కుటుంబ సంక్షేమ నిధి అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా మరణించిన ఉపాధ్యాయులు 31 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు లక్షల చొప్పున ఒక కోటి 86 లక్షల రూపాయలను అందజేయడం జరిగిందని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కస్పరాజు వెంకన్న ఉపాధ్యక్షులుగా ఏం వెంకటేశ్వర్లు, కొండమీది కృష్ణవేణి, కోశాధికారిగా శ్రవణ్ కుమార్, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ గా భూతం భక్తుల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు సిలివేరు నారాయణ, జంపాల అనిల్ కుమార్, ఆనంద్ బాబు, పున్న కృష్ణయ్య పల్లెటి వెంకటయ్య ,బక్క దివంత, సతీష్ ,గిరి , సాధిక్,మమత నియామత్, శిరీష, తబుసం, గణేష్ పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్,స్ట్రాంగ్ రూమ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు.బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.నూరు శాతం బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తప్పని సరిగా తీసుకోవాలని ఆదేశించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 15 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 6,043 మంది అభ్యర్థులు గ్రూప్3 పరీక్షకు హాజరుఅవుతారని, పురుషులు 3240,స్త్రీలు 2803 మంది ఈ పరీక్షకు హాజరవుతారన్నారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్షాకేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.పరీక్షాకేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను పరీక్ష జరిగే సమయంలో మూసివేయాలన్నారు.పోలీసు బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని, పరీక్ష ఎంట్రెన్స్ గేట్, పరీక్షాకేంద్రాలలో టేబుల్, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. సానిటైజ్ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్,అంబులెన్సు కూడా అందుబాటులో ఉంచాలన్నారు.ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. శిశు సంక్షేమ శాఖ వారు సెంటర్ లో ఒక్క అంగన్వాడీ టీచర్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ సైదులు జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-చింతలపాలెం

సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కుటుంబ సమగ్ర సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారన్నారు. అనంతరం తహశీల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేను సక్రమంగా నిర్వహించి, సర్వేను మండలములో ముందుగా నిర్వహించి మండలం నెంబర్ వన్ స్థానంలో నీలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, సర్వే అధికారులు పాల్గొన్నారు.

ఆలయం పునర్నిర్మాణంపై దాతలతో చర్చ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పునర్నిర్మాణ ప్రధాన దాత మొసలి ఉదయ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎల్లాంల శాలిని జంగయ్య మాజీ సర్పంచ్ కలిశారు.ఆలయ అభివృద్ధిపై చర్చించారు. గ్రామంలోని పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం, ఆలయ అభివృద్ధికి తోడ్పడతానన్నారు.త్వరలోనే ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ పాఠశాల పరిస్థితుల గరించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బత్తిని సుధాకర్‌గౌడ్, వంగాల రమేష్‌గౌడ్, సురుపంగ వెంకటేష్, ఎల్లాంల వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట బుధవారం, సుంచు సప్న బాబు కూతురు వివాహ వేడుకలో మాజీ వార్డు నెంబర్ కళ్లెం విజయజహంగీర్‌గౌడ్ పాల్గొని ఆశీర్వదించి, రూ.5,000 ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి నాసరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంచు జగరయ్య, కళ్లెం బాబురావు గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుంచు సంజీవ, సగ్గు కృష్ణస్వామి, ఉప్పునూతల రాజశేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) చిట్యాల మండల కార్యదర్శిగా శంకరయ్య

నవతెలంగాణ-చిట్యాల



సీపీఐ(ఎం) చిట్యాల మండల పార్టీ కార్యదర్శిగా అవిశెట్టి శంకరయ్య, సహాయ కార్యదర్శి గా కత్తుల లింగస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.గుండ్రాంపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ మండల మహాసభ లో మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. 22మంది మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా జిట్ట నగేష్,అరూరి శ్రీను,జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, మెట్టు నర్సింహా,నెలికంటి నర్సింహా,లడే రాములు, మెట్టు పరమేష్,పంది నరేష్, కోనేటి రాములు, ఐతరాజు యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,నకిరేకంటి రాములు,దేశబోయిన సరస్వతి,జిట్ట స్వామి,మాదరబోయిన వెంకన్న లను మహాసభ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.అదేవిధంగా మండల కమిటీ ఆహ్వానితులుగా పామనుగుళ్ళ అచ్చాలు, రాచకొండ శ్యాంసుందర్ లను ఎన్నుకున్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి జి.కర్నాకర్

నవతెలంగాణ-చౌటుప్పల్

డిసెంబర్ 15,16,17వ తేదీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ కోరారు.బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహాసభల డోర్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరంమాట్లాడుతూ డిసెంబర్ 15న పట్టణకేంద్రంలో 10వేల మందితో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16,17 తేదీల్లో జిల్లా నలుమూలల నుండి విచ్చేసే ప్రతినిధులకు స్వాగతం పలకాలని తెలిపారు. 14న ఇంటికో ఎర్ర జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ



సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా, బండారు నర్సింహా, అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, కమిటీ సభ్యులు బొడ్డు అంజిరెడ్డి, దాడి సురేందర్‌రెడ్డి, తొర్పునూరిమల్లేశం, కొంగరి కనకయ్య, చీకూరి ఈదయ్య, సిలివేరు జంగయ్య, ఎమ్.డి.రేష్మ, భావండ్లపల్లి స్వామి, పర్నె ధర్మారెడ్డి, బాతరాజు దశరథ, బొమ్మకంటి కృష్ణ పాల్గొన్నారు.

సాగునీటి కాలువలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తుర్కపల్లి

మల్లన్న సాగర్ నుండి వచ్చే కెనాల్ సంగ్యతండా దగ్గర 16వ ప్యాకేజీ డీబీ1 దగ్గర ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సొంత నిధులతో సబ్‌కెనాల్ ఏర్పాటు చేశారు.తుర్కపల్లి మండలంలోని తోక చెరువు నుండి యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం, సైదాపురం, తల్లాగూడం,బహుపేట,వంగపల్లి గ్రామం వరకు చెరువులను పరిశీలించారు.ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే ధ్యేయంగా ముందుకు పోతున్న ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు రైతులందరూ ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ధనావత్ శంకర్‌నాయక్, తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,ఆలేరు మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పట్టునాయక్,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బానోత్ వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.21000 మంజూరు చేశారు. ఈచెక్కును హాలియా మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డిసత్యనారాయణకి బుధవారం అందజేశారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మయ్య, భాసోనిబావి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్య నాయక్, మీసేవ అంజి, బొడ్డుపల్లి రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న డిసెక్షన్ హాల్ అటెండెంట్స్ (04) పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా ఉపాధి కల్పనా అధికారి మాధవరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశాలను అనుసరించి పొరుగు సేవల పద్ధతిలో తిరిగి రెండవ సారి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీం మెంబర్ సెక్రెటరీ బి.శాంతిశ్రీ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు https://yadadri.telangana.gov.in వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ఈ నెల 16 నుండి 23వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా (పని దినములలో) జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి కార్యాలయంలోని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీం) ఆఫీసులో అందజేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఇంతకు పూర్వం ప్రజావాణి లేదా టీం కార్యాలయంలో అప్లై చేసుకున్న వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు గల టీం ఆఫీస్ నందు సంప్రదించాలన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త వల్లబోతు స్వామి కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లానాయకులు కొంతం భాస్కర్ రెడ్డి బుధవారం స్వామికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక సహాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకుల సమక్షంలో స్వామి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి,ఎన్ఎస్‌యూఐ మునుగోడు నియోజకవర్గం మాజీ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్,ఊదరి లింగయ్య, ఐతరాజు లక్ష్మయ్య, ఎంగలి భీంరెడ్డి, చెన్నోజు విజయ్‌చారి, బత్తుల వినోద్, జంగం సందీప్,ఐతరాజు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

16న కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలి

నవతెలంగాణ -దేవరకొండ టౌన్

పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల కోసం బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 16వ తేదీన రాష్ట్రంలో ఉన్నటువంటి కలెక్టరేట్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక గా నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యాలయాలను ముట్టడి కోసం విద్యార్థి సంఘం నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సంఘాల నాయకులు అందరు కూడా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



గ్రామభారతి ఆధ్వర్యంలో 16వ మూలం సంత

నవతెలంగాణ-పెద్దవూర

గ్రామ భారతి 28 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామ భారతి, సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 16వ మూలం సంత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామ భారతి రాష్ట్ర అధ్యక్షురాలు సూర్యకళ తెలిపారు. గురువారం గుంటూరు నుంచి హైదరాబాద్ వెళ్తూ పెద్దవూర మండల కేంద్రంలో నవతెలంగాణతో మాట్లాడారు. ఈ నెల 16న తార్నాకలోని మర్రికృష్ణ హాల్లో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల సంత జరుగుతుందని తెలిపారు. గ్రామ భారతి సంస్థ ప్రారంభమై 28 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి శనివారం వారాంతపు సంత లేదా నెలవారి సంత ఏర్పాటు చేస్తున్నామన్నారు.. ఈ సంతలో గోఆధారిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, గోఉత్పత్తులు,మిద్దెతోట, దేశీ విత్తనాలు, మొక్కలు వ్యవసాయ విలువ జోడింపు ఉత్పత్తులు, ఆయుర్వేద, పంచగవ్య లాంటి ఆరోగ్య విషయాలు, ప్రకృతి, ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులు, ప్రకృతి వ్యవసాయం పాడిపై పుస్తకాలు,చేనేత దుస్తులు, వస్త్రాలు,కుల వృత్తులు, చేతి వృత్తులు తినుబండారాలు,వీటికి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. అయితే ఈ కార్యక్రమంలో ఆరోగ్యకరమైన మిల్లెట్ ఆహారం, నోరూరించే మిల్లెట్స్ ఐస్‌క్రీం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

కాళోజీ చిత్రపటానికి నివాళులు

నాగార్జునసాగర్ : నాగార్జున సాగర్ మహాత్మా జ్యోతిబా పూలే బి సి గురుకుల పాఠశాలలో కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాయత్రి, ఏడిపి గాయత్రి ఉపాధ్యాయ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై లారీ- గడ్డి ట్రాక్టర్ ఢీ

ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయంతో ... ట్రాలీ తొలగింపు



నవతెలంగాణ -కేతేపల్లి

ఎమ్మెల్యే వేముల వీరేశం మండలంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా 65 నెంబర్ జాతీయ రహదారిపై కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద ప్రమాదవశాత్తు లారీ – గడ్డి ట్రాక్టర్ ఢీకొని రోడ్డు పై ట్రాలీ పడిపోయింది. అది గమనించిన ఎమ్మెల్యే తక్షణమే తన వాహనాన్ని ఆపి ఆ ట్రాలీని అక్కడ ఉన్న జనం సహాయంతో తొలగించారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆటో డ్రైవర్లకు, వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్.ఐ రామ్మూర్తి ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు. బుధవారం ఉదయం పేర్వాల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మారం ఆంజనేయులు తన ఆటోలో 20 మంది కూలీలను ఎక్కించుకొని ప్రమాదకరంగా కొండమల్లేపల్లి రహదారి మీదుగా చింతపల్లి వైపునకు వెళ్లడగా రహదారిపై అట్టి ఆటోను పట్టుకొని సీజ్ చేసి ఆటోడ్రైవర్ ఆంజనేయులు పై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి కూలీలను ఎక్కించుకొని రహదారులపై దూర ప్రయాణాలు చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కోసం పోలీసులు సూచించిన నియమ నిబంధనలు పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించిన అతివేగంగా వాహనాలను నడిపిన అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ధాన్యాన్ని వెంటనే కనుగోలు చేయాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల కేంద్రంలో బుధవారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు చేసిన విధంగా ఈ ప్రభుత్వం కూడా రైతులకు గిట్టుబాటు ధర అందించి రైతులకు నష్టం జరగకుండా వడ్లు కొనుగోలు చేసి రైతులకు తక్షణమే ప్రభుత్వం నుంచి అందవలసిన బోనస్ ఎటువంటి షరతులు లేకుండా అందించాలని ఆయన అన్నారు.మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మారుతి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు ఒక కింటాకు గిట్టుబాటు 2850 రూపాయల ధర రైతుల పక్షపాతిగా నిలబడిందని,ఈ ప్రభుత్వం మిల్లర్ల యాజమాన్యంతో మాట్లాడి కనీస ధర 2500 కూడా ఇప్పించలేక విఫలమైందని ఎద్దేవా చేశారు.ఈ అసమర్థ ప్రభుత్వంపై రైతన్నలకు విసుగు పుట్టేలా చేస్తున్నారని ఇప్పటికైనా రైతన్న గోస పట్టించుకొని గిట్టుబాటు ధర అందేలా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కులగణన పరిశీలన

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలో నిర్వహిస్తున్న కుల గణనను తహసీల్దార్ ఏ పుష్పలత శుక్రవారం పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 60 మంది ఎన్యుమరేటర్ల ద్వారా కులగనన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులగణన ఆలస్యం అవుతున్న దృష్ట్యా మరి కొంత మంది సిబ్బందిని నియమించి సర్వే వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పి సహకరించాలన్నారు. వీరి వెంట ఏ ఎస్ ఓ రేఖ, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వికలాంగులకు పెన్షన్ పెంచాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచి ప్రతి నెల సక్రమంగా అందజేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వెంకన్నయాదవ్ కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలుకై వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 23 వరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 26న హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే వికలాంగుల మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బండారు రాములు, ఒంటెపాక వెంకన్న అంబేద్కర్, దశరథ, నల్లగొండ లింగయ్య, చిలుకూరి అనంతరాములు, టేకుల కృష్ణారెడ్డి, ఎల్ల లక్ష్మయ్య, బుడిగ వెంకన్న, యాతకుల బిక్షం, తిరుపతయ్య, శోభ , సైదమ్మ పాల్గొన్నారు.

నూతన వధు వరులను ఆశీర్వదించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూరు మండల కేంద్రంలోని వైవిఆర్ ఫంక్షన్‌హాల్లో గోగు యాదయ్య, అండాలు కుమారుడు గోగు నాగరాజు వివాహ మహోత్సవానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా పామనగుండ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి ఎల్లయ్య కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వల్లాల ఆదర్శ పాఠశాలలో షూ పంపిణీ

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని వల్లాల గ్రామంలో ఆదర్శ పాఠశాలలో భువనగిరి విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు. 6వ తరగతి చదువుతున్న విద్యార్థులు 60 మంది విద్యార్థులకు స్కూలు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహ క్లబ్ అధ్యక్షురాలు సరళ ,ప్రిన్సిపల్ కృష్ణమోహన్, వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి , సత్యనారాయణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగం పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-కట్టంగూర్

ఇంట్లో ఉపయోగించే వంట గ్యాస్ వినియోగం పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మిట్టపల్లి శివ శంకర్ సూచించారు. గ్యాస్ వినియోగంపై బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఉపయోగించేటప్పుడు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ఏజెన్సీ తరఫున పెన్నులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య, ఉపాధ్యాయులు ఆంథోని, చిన్ని శ్రీనివాస్, గఫూర్, శ్రీనివాస్ రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఏనుగు సైదులు, సుంకరబోయిన అశోక్ పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

దామరచర్ల ప్రాజెక్టు మాడుగులపల్లి మండలంలోని కల్వలపాలెం గ్రామం అంగన్వాడీ సెంటర్లో పోషణ అభియాన్ కార్యక్రమం బుధవారం సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా చిట్యాల మమత,సైదులు దంపతుల కుమార్తె వేదశ్రీ కి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్‌వైజర్ జే.నాగమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగయ్య ,స్కూల్ టీచర్ సరిత,అంగన్వాడీ టీచర్స్, లెంకల కల్పన,ఆయా నవ్య పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కుటుంబకలహాలు, ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఒక మేకల కాపరి ద్వారా, నాగార్జున పేట గ్రామ శివారులోని ఫారెస్ట్ భూమిలో చెట్ల పొదలల్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి శవం కుళ్లిన స్థితిలో ఉన్నదని సమాచారం రాగా, పోలీస్ వారు అక్కడికి వెళ్ళి చూసి, శవం ప్రక్కన ఉన్న మృతుడి ఫోన్ ద్వారా అతని భంధువు లకి సమాచారం ఇవ్వనైనది. అదవిదేవులపల్లి మండలం కొత్తనంది కొండ గ్రామానికి చెందిన కుర్ర రాజశేఖర్ (24) తన భార్య మమత, ఇద్దరు మగ పిల్లలతో హైదరాబాద్‌లోని మీర్‌పేటలో ఆటో తోలుకొని జీవిస్తున్నాడు. తన కుటుంబ కలహాలు, ఆర్థిక పరిస్థితులు వల్ల గత నెల 27న నాగార్జున సాగర్‌కి హైదరాబాద్ నుండి వచ్చాడు. మరుసటి రోజు తేదీ. 28న ఉదయం తన భార్య మమతకు ఫోన్ చేసి, పురుగుల మందు తాగుతున్నాను అని చెప్పి ఫోన్ కలువకుండా పెట్టుకున్నాడు. మృతుడి భార్య మీర్ పేట పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు పెట్టించి. ఎక్కడ వెతికినా అతని ఆచూకీ తెలియక పోవడం తో మృతుని తమ్ముడు కూడా అదవిదేవులపల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు పెట్టాడు. మృతుడి శవం పక్కన ఒక పురుగుల మందు డబ్బా కూడా దొరికింది. మృతుడి అన్న కొర్రా సురేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరశేఖర్ కేసు నమోదు చేసి, శవం కుళ్లిన స్థితి లో ఉండటం వలన, డాక్టర్‌ని సంఘటన స్థలంకి పిలిచి, శవ పంచనామా చేయించారు.

దొంగతనాలకు పాల్పడిన యువకుల అరెస్టు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

జల్సాలకు అలవాటు పడి కష్టపడకుండానే డబ్బు సంపాదించాలనే చెడు ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్న యువకులు కారులో వేళ తున్నారన్న సమాచారంతో గుడిపల్లి పోలీసులు నిఘా వేసి అదుపులోకి తీసుకుని విచారించారు. దేవరకొండ డీఎస్పీ జి.గిరిబాబు బుధవారం గుడిపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అంగడి పేట గ్రామానికి చెందిన తంగిళ్ల గంగాధర చారి ,మోట మర్రి అంజనేయులు జల్సాలకు అలవాటు పడిన ఇద్దరు కలిసి సంవత్సర క్రితం పీఏపల్లి మండల కేంద్రంలోని వంగాల లక్ష్మారెడ్డి ఇంటిలో ఐదు తులాల బంగారం, 5లక్షలు ,వారం క్రితం అంగ పేట గ్రామంలోని రాజు ఇంటిలో రూ. 92,000వేలు, కొండమల్లేపల్లి మండలంలోని ఓ ఎలక్ట్రికల్ షాపులో మోటర్లు దొంగిలించారు. నిందితుల నుంచి పీఏ పల్లి మండలంలో అపహరించిన చంద్రహారాన్ని,అంగడిపేట దొంగతనంలో 45 వేల రూపాయలను, కొండమల్లేపల్లిలో కూలర్ మోటార్లను, చరవాణిలను, కారును స్వాధీనం చేసుకున్నారు..మొత్తం సొమ్ము విలువ ఆరు లక్షలు ఉంటుంది. మల్లేపల్లి సిఐ కె.ధనుంజయ గౌడ్‌ను, గుడిపల్లి ఎస్ఐ డి నరసింహులును, సిబ్బంది శ్రీధర్‌రెడ్డి, హేమా నాయక్, గురువారెడ్డి, భాస్కర్, హట్టి నాయక్, లింగయ్య ,రవిలను దేవర కొండ డీఎస్పీ జి గిరిబాబు అభినందించారు.